RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 187 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 8, నవంబర్ 2022



ఆందోళన కలిగించేలా అంతర్జాతీయ పరిణామాలు 2లో



భారత ఎన్నికల విధానాన్ని మార్చాలి 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## సమస్యలను తన కళ్లతో
# చూస్తున్నా...

తెలంగాణ సమస్యలను పట్టించుకోని పాలకులు
విద్యా,వైద్య రంగాలు మరీ అధ్వాన్నం



- రాష్ట్రంలో ఏ ఒక్క రైతు సంతోషంగా లేడు
- ప్రజల గొంతు నొక్కేస్తున్నా..అది ఆగదు
- తెలంగాణను వీడడం బాధగా ఉంది
- ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు బాగా పనిచేస్తున్నారు
- కామారెడ్డి జిల్లాలో జోడోగర్జన యాత్రలో రాహుల్
- మోడీ, కెసిఆర్‌లు ఒక్కటే అని వ్యాఖ్యలు

**కామారెడ్డి,నవంబర్7(ప్రజామంటలు):** తెలంగాణలో సమస్యలు అనేకం ఉన్నా పట్టించుకునే స్థితిలో పాలకులు లేరని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రధానంగా వైద్యరంగంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణలో జోడోయాత్ర ముగిసిన సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్ మాట్లాడారు. రాష్ట్రాన్ని విడిచి వెళ్లడం బాధగా ఉందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రంలో కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారన్న ఆయన... దెబ్బలు తాకినా, అనారోగ్యానికి గురైన పట్టుదలతో వారు పనిచేయడం భావోద్వేగానికి గురైనట్లుగా రాహుల్ వెల్లడించారు. దీన్ని మీడియాలో చూపించినా, చూపించకపోయినా తన కళ్లతో చూస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో తనని కలిసిన ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేడన్నారు. తెలంగాణ గళాన్ని ఒక చోట నొక్కేస్తే ఇంకో ప్రాంతం నుంచి వినిపిస్తుందని దానిని ఎవ్వరూ అణచివెయ్యలేరన్నారు. ఇక్కడ చేసిన పాదయాత్రను ఎప్పటికీ మరిచిపోనని రాహుల్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో ఏ ఒక్కరైతు మిగతా... 5లో



## ఆ ముగ్గురు నిర్దోషులే..!

- అత్యాచారం కేసులో సుప్రీం కీలక తీర్పు
- మరణశిక్ష పడ్డ ముగ్గురి శిక్ష రద్దు

**న్యూఢిల్లీ,నవంబర్7(ప్రజామంటలు):** పదేళ్ల క్రితం ఢిల్లీలో 19 ఏళ్ల యువతిపై హత్యాచారం కేసులో మరణ శిక్ష పడిన ముగ్గురిని సుప్రీంకోర్టు నిర్దోషులుగా మిగతా... 2లో

## అగ్రవర్ణ పేదలకు
## రిజర్వేషన్ సరైందే..

- 10శాతం రిజర్వేషన్లను సమర్థించిన సుప్రీం ధర్మాసనం
- కేసులపై సుప్రీం కీలక తీర్పు వెల్లడి
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదని సమర్థన

**న్యూఢిల్లీ,నవంబర్7(ప్రజామంటలు):** అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కీలక తీర్పును వెలువరించింది. అగ్ర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. చీఫ్ జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పును వెలువరించింది. అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని.. సవాల్ చేస్తూ పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మిగతా... 2లో



## వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పాలనను
# అంతం చేస్తాం

- మునుగోడులో గట్టి పోటీ ఇచ్చాం
- బీజేపీ నైతిక విజయం సాధించింది
- నిజమైన ఆట ఇప్పుడు మొదలైందన్న కిషన్ రెడ్డి
- నెల్లూరులో సమాచార కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి



**నెల్లూరు,నవంబర్7(ప్రజామంటలు):** మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చామని.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ నైతిక విజయం సాధించిందని ఆయన చెప్పారు. ఉపఎన్నిక సమయంలో బీజేపీ పై తప్పుడు ప్రచారాలు చేసి.. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ పై విమర్శలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ నుంచి డబ్బులు తెచ్చి.. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిందని బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. నిజమైన ఆట ఇప్పుడు మొదలైందని కిషన్ రెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికలలో కేసీఆర్ కుటుంబపాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని.. ఆరోపించారు. కేసీఆర్‌కు రోజులు మిగతా... 2లో



## మద్యం, డబ్బులతోనే
## మునుగోడులో గెలిచారు

- ఇద్దరు కోటీశ్వరుల మధ్య స్రవంతి పోటీ
- తెలంగాణలో బిజెపి, టిఆర్ఎస్‌లే తమ ప్రత్యర్థులు
- రాహుల్ జోడో యాత్రకు విశేష స్పందన
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్

**కామారెడ్డి,నవంబర్7(ప్రజామంటలు):** మునుగోడులో జరిగింది డబ్బు, మద్యం ఎన్నికలని, గెలిచింది మద్యం, మనీ అని, ప్రజాస్వామ్యాన్నీ ఖూని చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ అన్నారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పాల్వాయి స్రవంతి గొప్ప ధైర్యం ఉన్న వ్యక్తి అని, ఇద్దరు కోటీశ్వరుల మధ్య స్రవంతి మిగతా... 2లో



## కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు!

- తనతో చర్చించాలని విద్యాశాఖ మంత్రికి సూచన
- ప్రభుత్వానికి లేఖ రాసిన గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్,నవంబర్7(ప్రజామంటలు):** విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ నియామకాల భర్తీని పర్యవేక్షించే 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై లేఖ రాశారు. రాజ్ భవన్‌కు వచ్చి ఈ బిల్లు గురించి తనతో చర్చించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి ఆమె సూచించారు. గత 8 సంవత్సరాలుగా వర్సిటీల్లో రిక్రూట్మెంట్స్ ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రిక్రూట్మెంట్స్ చేస్తే ఎలా చేస్తారు. లోకల్ అభ్యర్థులకు ఎంతమేరకు ప్రాధాన్యత ఉంటుంది? కేటగిరీల విభజన ఎలా ఉంటుంది ? అనే అంశాలపై రాష్ట్ర సర్కారును గవర్నర్ వివరణ కోరారు. యూజీసీ గైడ్ లైన్స్ ప్రకారం రిక్రూట్మెంట్స్ చేయాల్సిన అవసరం ఉందని మిగతా... 2లో

## పార్టీ పేరు మార్పుపై
## బహిరంగ ప్రకటన

- పబ్లిక్ నోటీస్ ఇచ్చిన గులాబీ నేత
- ఈసి నిబంధనల మేరకు అభ్యంతరాలపై నోటీస్

**హైదరాబాద్,నవంబర్7(ప్రజామంటలు):** పేరు మార్పునకు సంబంధించి టీఆర్ఎస్ పార్టీ పబ్లిక్ నోటీస్ ఇచ్చింది. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడంపై అభ్యంతరాలు తెలియజేయాల్సిందిగా కోరింది. అభ్యంతరాలు ఉంటే నెల రోజుల్లోగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు తెలపాలని ఈ పబ్లిక్ నోటీస్‌లో పేర్కొంది. పార్టీ ప్రెసిడెంట్ పేరుతో ఈ ప్రకటన వెలువడింది. ఈ ఏడాది అక్టోబర్ 5 దసరా పండుగ రోజున టీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. పార్టీ కార్యకలాపాలను జాతీయ స్థాయిలో విస్తరించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు పార్టీ నియమావళిలో మార్పులు చేశామని మిగతా... 5లో

## ధర్మపురిలో నేత్రపర్వంగా
## అనంత దీపారాధన


- పంచ సహస్రాధిక దీపాలంకరణకు విశేష స్పందన

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి నవంబర్ 07 (ప్రజా మంటలు):** కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా, ధర్మపురి క్షేత్రంలోని పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న బ్రహ్మ పుష్కరిణి (కోనేరు)లో సోమవారం రాత్రి దేవస్థానం పక్షాన నిర్వహించిన అనంత దీపారాధన నేత్ర పర్వంగా సాగింది. కార్తీక పౌర్ణమి అపురూప సన్నివేశ నేపథ్యంలో, క్షేత్రంలో ఏర్పాటు చేసిన, అరుదైన, అపురూప సన్నివేశ కొనసాగింపుగా, సోమవారం మద్యాహ్నం 3గంటలనుండి శ్రమించి ఏర్పాటు అగణిత దీపాలంకరణలకు అనూహ్య స్పందన లభించింది. మిగతా... 5లో



## ప్రజానాడి




## నేషనల్ హైవే భూసేకరణ
# వేగవంతం చేయాలి

- మెదక్ - సిద్దిపేట నేషనల్ హైవే నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,నవంబర్7 (ప్రజా మంటలు):** మెదక్ - సిద్ధిపేట నేషనల్ హైవేకు సంబంధించిన భూసేకరణ వేగవంతం చేయా లని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. పనుల కోసం మెదక్‌లో 26.82 హెక్టార్లు, సిద్ధిపేటలో 18.25 హెక్టార్ల భూసేకరణ, మెదక్ జిల్లాలో 9.35 హెక్టార్ల అటవీ భూమి సేకరించాల్సి ఉందని అధికారులు చెప్పారు. భూసేకరణకు సంబంధించి పనులు వేగవంతం చేయాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. అటవీ భూముల సేకరించాల్సి ఉండడంతో ఫారెస్ట్ అధికారులతోనూ మాట్లాడారు. నేషనల్ హైవే మిగతా... 2లో



## అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శం



- అభివృద్ధి పనులకు మంత్రి సబిత శంకుస్థాపన

**హైదరాబాద్,నవంబర్7 (ప్రజా మంటలు):** అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మన ఊరు - మన బడి, బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నందుపల్లి గ్రామంలో సీసీ రోడ్డును, పడమటి తండా గ్రామంలో బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. మిగతా... 2లో

## కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా..

- షోకాజ్ నోటీసుకు సమాధానం కూడా ఇచ్చా
- భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్7(ప్రజామంటలు):** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసుకు రెండు రోజుల క్రితమే రిప్లై ఇచ్చానని తెలిపారు. తారిక్ అన్వర్ అందుబాటులో లేరని చెప్పారు. ప్రస్తుతానికి తన నియోజకవర్గ పనుల కోసం తిరుగుతున్నానని చెప్పారు. షోకాజ్ నోటీసు ఇచ్చినప్పుడు పాదయాత్రలో ఎలా పాల్గొంటానని ఆయన ప్రశ్నించారు. క్లీన్ చీట్ వచ్చాకే జోడో యాత్రలో పాల్గొంటానని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.



సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి, మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. టీఆర్ఎస్ మిగతా... 2లో



## 11న విశాఖకు మోడీ

- ఆందోళనకు సిద్ధం అవుతున్న స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు
- మూడ్రోజుల పాటు ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రకటన

**విశాఖపట్టణం,నవంబర్7(ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోదీకి విశాఖ పర్యటనలో నిరసన సెగ తగిలే అవకాశాలు ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడంపై ఉద్యోగులు మోదీకి తమ నిరసనను వ్యక్తం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు విశాఖలో తమ ఆందోళనలను ఉధృతం చేసేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్ పోరాట సమితి కార్యాచరణ రూపొందించింది. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం వలన తమ కుటుంబాలు అనుభవిస్తున్న భాధలు ప్రధాని మోదీకి తెలిసేలా తమ నిరసన ఉంటుందని పోరాట సమితి నాయకులు చెప్పారు. విశాఖపట్నంలో ఈ నెల 11 ప్రధాని మోదీ మిగతా... 2లో



## హేమంత్ సోరెన్‌కు
## సుప్రీంలో ఊరట

- మైనింగ్ లీజు కేసులో హైకోర్టు విచారణపై స్టే

**న్యూఢిల్లీ,నవంబర్7(ప్రజామంటలు):** మైనింగ్ లీజు కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. సీఎం హోదాలో సోరెన్ అక్రమాలకు పాల్పడ్డారని దాఖలు చేసిన పిటిషన్‌ను జార్ఖండ్ హైకోర్టు విచారణకు స్వీకరించడంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ వ్యవహారంపై హేమంత్ సోరెన్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. వ్యక్తిగతంగా తనపై కక్షతో ఆ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ మిగతా... 2లో

## 11న విశాఖకు మోడీ

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించనున్నారు. స్టీల్‌ప్లాంట్‌లో కేంద్ర ప్రభుత్వం తన వాటాను ఉప సంహరించుకోవాలన్న ప్రణాళికపై వైజాగ్ స్టీల్ ఎలాంట్ పోరాట సమితి (వీఎస్‌పీపీఎస్) నిరసన తెలుపనున్నది. మోదీ విశాఖకు వచ్చిన రోజు దాదాపు 10 వేల మంది ఉద్యోగులు మూకుమ్మడిగా విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించింది. నవంబర్ 9న గుర్రంపాలెం నుంచి ద్వారకా నగర్‌లోని జీవీఎంసీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకు 1,000 మందితో బైక్ ర్యాలీ చేపట్టాలని ఎలాన్ చేస్తున్నారు. వీఎస్‌పీ ప్రైవేటీకరణతో తామెంత ఇబ్బందిపడతామన్నది ప్రధానికి చేరేలా తమ నిరసనలు ఉంటాయని వీఎస్‌పీపీఎస్ నేతలు చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరి 3 న ప్రారంభమైన వీఎస్‌పీ పోరాట సమితి ఆందోళనలు ఇవాల్టికి 635 రోజులకు చేరుకున్నాయి. స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తమ ఆందోళనను ప్రదర్శిస్తానమి సమితి కన్వీనర్ అయోధ్యరామ్ తెలిపారు. ఇప్పటికే నగరంలోని 10 వేల పాయింట్లలో 'మోదీ జీ స్టాప్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ సేల్' పోస్టర్లు అతికించినట్లు చెప్పారు. ప్రధాని పాల్గొనే బహిరంగ సభకు ఎలాంటి అవాంతరాలు కల్పించమని స్పష్టం చేశారు. ప్రధానిని కలిసి విన్నవించేందుకు వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులకు విన్నవించినట్లు అయోధ్యరామ్ తెలిపారు.

## హేమంత్ సోరెన్‌కు సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

దాఖలు చేశారని అన్నారు హేమంత్ సోరెన్. ఇదే కేసులో అనర్హత వేటును ఎదుర్కొంటున్నారు హేమంత్ సోరెన్. ఆయనపై అనర్హత వేటు వేయాలని గవర్నర్‌కు ఈసీ సిఫారసు చేసింది. షెల్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం, ముఖ్యమంత్రి, హేమంత్ సోరెన్ సన్నిహితుల తరఫున మైనింగ్ లీజులను తప్పుగా తీసుకున్నారనే ఆరోపణలకు సంబంధించిన పిఐఎల్‌ను సుప్రీంకోర్టు నిర్వహించలేనిదిగా పరిగణించింది. అయితే.. ఇది సత్య విజయం అని హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. ఈ పిల్‌ను శివశంకర్ శర్మ అనే వ్యక్తి జార్ఖండ్ హైకోర్టులో దాఖలు చేశారు. దాని నిర్వహణను ప్రశ్నిస్తూ.. ముఖ్య మంత్రి సోరెన్, జార్ఖండ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో (స్పెషల్ లీవ్ పిటిషన్) దాఖలు చేశాయి. జార్ఖండ్ హైకోర్టులో ఈ అంశానికి సంబంధించిన పిల్ విచారణపై స్టే విధించాలని సోరెన్ కోరారు. ఆగస్టులో ఆయన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. శివశంకర్ శర్మ అనే వ్యక్తి హైకోర్టులో దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యం (పిఐఎల్) నిర్వహించదగినది కాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ సుధాన్షు ధులియాతో కూడిన ధర్మాసనం సోమవారం తీర్పునిచ్చింది. గతంలో, జార్ఖండ్ హైకోర్టు ఈ పిటిషన్‌ను నిర్వహించదగినదిగా పరిగణించింది.రాష్ట్ర ప్రభుత్వం, హేమంత్ సోరెన్‌ల అప్పీల్‌పై సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ హాజరయ్యారు. విచారణ సందర్భంగా హైకోర్టులో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యం (పిఐఎల్) నిర్వహణ సామర్థ్యాన్ని ఆయన ప్రశ్నించారు. సిఎం హేమంత్ సోరెన్, అతని సన్నిహితులను ఆరోపిస్తూ శివశంకర్ శర్మ దాఖలు చేసిన రెండు పిల్‌ల ఉద్దేశ్యం భయపెట్టడమేనని ఆయన అన్నారు. పిటిషనర్ తండ్రికి సోరెన్ కుటుంబంతో పాత శత్రుత్వం ఉంది. పిటిషనర్ తరఫు న్యాయవాది రాజీవ్ కుమార్‌ను కోల్‌కతా పోలీసులు రూ. 50 లక్షల దోపిడీతో అరెస్టు చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలిపారు న్యాయవాది.

## ప్రజలంతా కెసిఆర్ వెంటే...

(మొదటి పేజీ తరువాయి)

మునుగోడులో టిఆర్ఎస్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని రోజులు అవాకులు చవాకులు చేసిన బీజేపీ నేతలకు



మునుగోడు ప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు. నల్లగొండలో హ్యాట్రిక్ సాధించామని, ఇక తెలంగాణలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలంతా టీఆర్ఎస్ వైపే ఉంటారనే విశ్వాసం తనకు ఉందని చెప్పారు. ప్రతి ఏడు లాగానే ఈసారి కూడా కార్తీక పౌర్ణమి సందర్భంగా నీలకంటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని వెల్లడించారు. ఎంతో మహిమగల నీలకంటేశ్వరున్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థికి కేవలం పదివేల మెజార్టీయే వచ్చింది. తన సోదరుడి కోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరోక్షంగా సహకరించారని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని పట్టించుకోలేదని, హస్తం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి కూడా వెంకట్ రెడ్డి దూరంగా ఉన్నారని ఆరోపణలు వచ్చాయి. మునుగోడు ఫలితాల్లో స్రవంతికి డిపాజిట్లు కూడా దక్కలేదు. వెంకట్‌రెడ్డి పరోక్షంగా తన సోదరుడు రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకునేందుకే స్రవంతికి అనుకూలంగా ప్రచారం చేయలేదని విమర్శలు వెల్లువెత్తాయి. ఇదే కారణంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంకట్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని వెంకట్‌రెడ్డి చెబుతున్నారు కానీ ఆయనపై నేడో రేపో వేటు పడే అవకాశం కూడా ఉంది. తమ్ముడి తరహాలోనే వెంకట్‌రెడ్డి కూడా బీజేపీలో చేరతారనే ప్రచారం జరిగింది. అయితే దీన్ని ఆయన ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్నారు. మరో రెండు మూడు రోజుల్లో వెంకట్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది.

## జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద

జగిత్యాల నవంబర్ 07 (ప్రజా మంటలు): ప్రస్తుత జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్దా అరుణశ్రీ బదిలీ కాగా, ఆమె స్థానంలో, జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా 2020 బ్యాచ్ కు చెందిన మంద మకరంద ను నియమించారు. అరుణశ్రీ కి ప్రస్తుతం ఇంకా ఏ విధులు కేటాయించకుండా, ఆమెను చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



## ఆందోళన కలిగించేలా అంతర్జాతీయ పరిణామాలు

- ట్విట్టర్, మెటాల్లో ఉద్యోగాల కోతతో భారతీయులపై ప్రభావం
- మరింత ఆందోళనకరంగా హెచ్1 బి వీసాల వ్యవహారం

న్యూఢిల్లీ,నవంబర్ 7(ప్రజామంటలు): దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్న వేళ అంతర్జాతీయ పరిస్థితులు కూడా భారతీయులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అమెరికా తదితర దేశాల్లో పనిచేస్తున్న వారికి ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ట్విట్టర్,మెటా తదితర సంస్థల్లో పరిణామాలతో చాలామంది రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ట్విట్టర్ లో ఉద్యోగం కోల్పోయిన అమెరికాలోని మనోళ్లకు కొత్త చిక్కు వచ్చి పడింది. హెచ్ 1బీ వీసాపై అక్కడ ఉంటున్న మనోళ్లు.. రెండు నెలల్లోగా కొత్త ఉద్యోగంలో చేరాలి. లేదంటే అమెరికా వదిలి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీంతో ట్విట్టర్ లో ఉద్యోగం కోల్పోయిన మనోళ్లందరూ కొత్త జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలోని కంపెనీలు నాన్ ఇమిగ్రెంట్ వీసా హెచ్ 1బీ కింద ఇతర దేశాల ఎంలాయీస్‌ను తీసుకుంటాయి. ఈ వీసా కింద ఎక్కువ శాతం మన దేశం, చైనా వాళ్లే వెళ్తుంటారు. హెచ్-1బీ వీసాతో మూడేండ్ల పాటు అమెరికాలో ఉండొచ్చు. ఈ గడువు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. మొత్తం మీద ఆరేండ్లకు మించి ఉండరాదు. అయితే చట్ట ప్రకారం.. ఉద్యోగం లేకుండా హెచ్ 1బీ వీసాపై అమెరికాలో ఉండడానికి వీల్లేదు. ఈ వీసా ఉండి ఉద్యోగం కోల్పోయినోళ్లు రెండు నెలల వరకు దేశంలో ఉండొచ్చు. అంతలోపు వేరే ఉద్యోగంలో చేరాలి. లేదంటే దేశం వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ట్విట్టర్‌లో మొత్తం 7,500 మంది ఉద్యోగులు ఉండగా.. వారిలో దాదాపు 670 మంది హెచ్ 1బీ వీసాదారులు ఉన్నారు. అయితే వీరిలో ఎంతమందిని కంపెనీ తొలగించిందనేది ఇంకా తెలియ లేదు. ఒకే ఒక్క ఆప్షన్.. కవేళ కొత్త జాబ్ దొరకకున్నా హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలో



ఉండేందుకు ఒక అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వాళ్లు బీ2 వీసాకు మారాలని సూచిస్తున్నారు. ఇది విజిటర్ వీసా. దీనిపై గరిష్టంగా 6 నెలలు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత కొన్ని నెలలు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. 45 రోజుల్లోగా జాబ్ దొరక్కపోతే బీ2 వీసాకు అప్లై చేసుకోవాలి. దీంతో మాజీ ఉద్యోగులకు కొంత టైమ్ దొరుకుతుంది. అప్పుడు కొత్త జాబ్ చూసుకొని మళ్లీ హెచ్ 1బీకి మారిపోవచ్చు. అయితే బీ2 వీసాపై ఉద్యోగం చేసేందుకు అవకాశం లేదు. ఈ టైమ్?లో బతికేందుకు అవసరమైన డబ్బులు సమకూర్చుకోవాలని యూఎస్ ఇమిగ్రేషన్ అటార్నీ రాబర్ట్ సూచించారు. కాగా, మాజీ ఉద్యోగులు కొందరు వర్సిటీల్లో అడ్మిషన్లకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ వారంలోనే వేలాది మంది ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ మేరకు వాల్ స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది. అయితే దీనిపై స్పందించేందుకు మెటా నిరాకరించింది. సెప్టెంబర్ క్వార్టర్‌లో నిరాశ జనక ఫలితాలు నమోదవుతాయని భావిస్తున్న మెటా వచ్చే ఏడాది నాటికి కంపెనీ స్టాక్ వాల్యూ 67 బిలియన్ డాలర్ల మేర తగ్గుతుందని అంచనా వేస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే మెటా అర ట్రిలియన్ డాలర్ల మేర నష్టాన్ని మూటగట్టుకుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గడం, టిక్ టాక్ నుంచి ఎదురవుతున్న పోటీ, యాపిల్ ప్రైవసీ పాలసీలో చేసిన మార్పులు, మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉండటం తదితర అంశాలు తలకు మించిన భారాన్ని మోపుతున్నట్లు మెటా చీఫ్ జూకర్ బర్గ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెడుతున్న పెట్టుబడి నుంచి పదేళ్ల తర్వాత గానీ రాబడి వచ్చే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో కాస్ట్ కట్టింగ్?లో భాగంగా ఉద్యోగ నియామ కాలను పక్కనబెట్టడంతో పాటు ఉన్న ఉద్యోగులను సైతం సాగనంపాలని జూకర్ బర్గ్ నిర్ణయించినట్లు సమాచారం.

## మద్యం, డబ్బులతోనే మునుగోడులో గెలిచారు

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేశారన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు రూ. 200 కోట్ల మద్యం తాగించారని విమర్శించారు. భారత్ జోడో యాత్రకు, దీనికి సంబంధం లేదన్నారు. మునుగోడులో ఎం జరిగిందనేది సమీక్ష చేస్తామని జైరాం రమేష్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం కేవలం కాంగ్రెస్ పార్టీయేనని జైరాం రమేష్ అన్నారు. కొత్త ఉత్సాహంతో, కొత్త శక్తితో కాంగ్రెస్ దూసుకొస్తుందని, సాధారణ ఎన్నికలు అయితే స్రవంతి గెలిచేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అసాధారణ ఎన్నిక కాబట్టి గెలవలేదన్నారు. రాజగోపాల్ రెడ్డి ఓడిపోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. చివరి 15 రోజులు ఎవరు ఎంత ఖర్చు పెట్టారో అందరికి తెలుసునని అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి షోకాజ్ నోటీస్ ఇచ్చామని, సమాధానం ఇస్తే ఏఐసీసీ చూసుకుంటుం దన్నారు. పార్టీకి క్రమశిక్షణ ముఖ్యమని గీత దాటితే చర్యలు తప్పవని జైరాం రమేష్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'కు రాష్ట్రంలో మంచి స్పందన లభించిందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ చెప్పారు. రాష్ట్రంలో 11 రోజుల పాటు 8 జిల్లాల్లో 319 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగిందని చెప్పారు. దక్షిణ భారత్ లోని ఐదు రాష్ట్రాల్లో పాదయాత్ర పూర్తి చేసుకుని, ఈరోజు మహారాష్ట్రలోకి చేరుకుంటుందన్నారు. నేటితో దక్షిణ భారత్ లో పాదయాత్ర ముగిసిందని, రేపటి నుంచి ఉత్తర భారత్ లో పాదయాత్ర మొదలవుతుందన్నారు. రాహుల్ పాదయాత్ర ఉపన్యాసాలు ఇచ్చే మన్ కీ బాత్ లాంటిది కాదని, ప్రజలు తమ సమస్యలను వినిపించుకునే పాదయాత్ర అని చెప్పారు. హైదరాబాద్ లోనూ 'భారత్ జోడో యాత్ర'కు విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణుల్లో రాహుల్ పాదయాత్ర నూతనోత్సాహం నింపిందన్నారు. రాష్ట్రంలో 'భారత్ జోడో యాత్ర' ప్రభావం లేదని ఎవరెన్ని మాట్లాడినా తాము పట్టించుకోమన్నారు. ÷ఎనుగోడులో ఓట్ల ఎన్నిక జరగలేదని, నోట్ల ఎన్నిక జరిగిందని జైరాం రమేష్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పాతరేసి, మద్యం, డబ్బుతో టీఆర్ఎస్ గెలిచిందని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా తమ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి బాగా కష్టపడ్డారని, ప్రత్యర్థి అభ్యర్థులపై పోరాడారని చెప్పారు. తాము మునుగోడులో ఓడిపోయినందుకు ఏ మాత్రం బాధపడడం లేదన్నారు. మునుగోడులో కాంగ్రెస్ ఓటమిని, ప్రజల తీర్పును అంగీకరిస్తామన్నారు. ఉప ఎన్నికలో ఎందుకు ఓడిపోయామనే దానిపై ఆత్మపరిశీలనతో పాటు పార్టీలో సమీక్షించుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందన్నారు. తమకు ఇతర రాష్ట్రాల్లో బీజేపీ ప్రత్యర్థి అయితే.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం బీజేపీ, టీఆర్ఎస్ తో పాటు ఎంఐఎం కూడా ప్రత్యర్థి పార్టీలని జైరాం రమేష్ చెప్పారు. తెలంగాణలో కాంట్రాక్టులు, కాంట్రాక్టర్ల చుట్టే ఎన్నికలు తిరుగుతున్నాయని ఆరోపించారు. దేశమంతా ఆహార భద్రత కోసం చూస్తుంటే.. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు 'జాతీయ మద్యం భద్రత'ను ప్రజలపై రుద్దుతున్నట్టు కనిపిస్తోందని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక తీరుపై ఎన్నికల కమిషన్ సమీక్షించాలని కోరారు.

## అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ సరైందే..

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేలా త్రివేది సమర్థించారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేసిన.. పిటిషన్లను జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేలా త్రివేది డిస్మిస్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కలిపిస్తూ చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టబద్ధమైందని.. రాజ్యాంగ మూలసూత్రాలను ఉల్లంఘించలేదన్న జస్టిస్ దినేష్ మహేశ్వరి పేర్కొన్నారు. దినేష్ మహేశ్వరి వ్యాఖ్యలను జస్టిస్ బేలా త్రివేది సమర్థించారు. రిజర్వేషన్లు కొందరి ప్రయోజనాల కోసం కాక సామాజిక, ఆర్థిక.. అసమానతలు అంతం చేయడానికి అనుమతించబడ్డాయని జస్టిస్ జె.బి.పార్థివాలా పేర్కొన్నారు. 70 ఏళ్ల క్రితం ప్రారంభ మైన రిజర్వేషన్లు దీర్ఘకాల అభివృద్ధి.. విద్యా రంగంలో అంతరాన్ని తగ్గించడంలో సహాయపడ్డాయన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో పాత కులవ్యవస్థ తిరిగి వచ్చిందని, ఎస్సీ, ఎస్టీలతో.. సమానంగా వారికి అవకాశాలు ఇస్తాయనే వాదన అంగీకరించబోమని జస్టిస్ బేలా త్రివేది పేర్కొన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత రిజర్వేషన్లపై పునఃపరిశీలించాల్సి ఉందన్నారు. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఈడబ్ల్యూఎస్‌కు 10శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై గత కొంతకాలంగా వివిధ వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ అభ్యంతరాలను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై సోమవారం న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ ఇవ్వడంలో ఎలాంటి వివక్ష లేదని కోర్టు తేల్చిచెప్పింది. అలాగే ఇది రాజ్యాంగ మూల స్వరూపాన్ని ఉల్లంఘించినట్లు కాదని పేర్కొంది. ఈ పిటిషన్లు ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించగా ఇందులో నలుగురు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సమర్థించడం విశేషం. జస్టిస్ రవీంద్రభట్ మాత్రం మిగతా నలుగురి తీర్పుతో విభేదించారు. కాగా 2019 సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల్లో పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు విద్యా సంస్థల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 40 వరకు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లంటిపైన విచారణ జరిపిన సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే న్యాయమూర్తి జస్టిస్ పార్దివాలా రాజ్యాంగం 103వ సవరణ చట్టం 2019ను సమర్థించారు. కాగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ కూడా ఈ పిటిషన్లను విచారించిన ధర్మాసనంలో ఒకరిగా ఉన్నారు. ఆయన కూడా రిజర్వేషన్ను సమర్థించారు.

## ఆ ముగ్గురు నిర్దోషులే..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. వివరాల్లోకి వెళితే.. 2012 ఫిబ్రవరిలో హర్యానాలోని రేవారీ జిల్లా రోధాయి గ్రామ శివారులోని ఓ పొలంలో తీవ్ర గాయాలతో కూడిన బాధిత యువతి మృతదేహాన్ని గుర్తించారు. దీనిపై ఢిల్లీలోని చావాలా పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. అత్యాచారానికి పాల్పడిన తర్వాత ఆమెపై కారులోని పరికరాలు, మట్టి కుండలతో విచక్షణా రహితంగా దాడిచేసి చంపినట్లు అప్పట్లో దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసును 2014 ఫిబ్రవరిలో ఢిల్లీలోని ఓ కోర్టు విచారించింది. ఆ బాలికను కిడ్నాప్ చేసి హత్యాచారానికి పాల్పడ్డారనే అభియోగాలను ఎదుర్కొన్న రవి కుమార్, రాహుల్, వినోద్ అనే ముగ్గురిని దోషులుగా గుర్తించింది. వారికి మరణ శిక్షను విధిస్తూ 2014 ఆగస్టు 26న తీర్పు ఇచ్చింది. అయితే ముగ్గురు వ్యక్తులు ఈ తీర్పును అదే ఏడాది ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టు కూడా స్థానిక కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. ముగ్గురు దోషులను జనారణ్యంలో తిరుగుతున్న ప్రమాదకర జంతువులుగా అభివర్ణించింది.అనంతరం ముగ్గురు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చివరకు ఈ ఏడాదిఏప్రిల్ లో ముగ్గురు దోషుల పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. మరణశిక్ష విధిస్తూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును రిజర్వ్‌లో ఉంచుతున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఇవాళ ఢిల్లీ హైకోర్టు తీర్పును రద్దు చేసి, ముగ్గురిని నిర్దోషులుగా ప్రకటించింది. ముగ్గురికి ఎటువంటి నేర చరిత్ర లేదని.. కుటుంబ నేపథ్యం కూడా చాలా బాగుందని.. ఈ అంశాల దృష్ట్యా శిక్షను తగ్గించాలని నిందితుల తరఫు న్యాయవాది వాదించారు. ఈ వాదనల ఆధారంగానే సుప్రీంకోర్టు వారిని నిర్దోషులుగా ప్రకటించినట్లు తెలుస్తోంది. అయితే ఈ తీర్పుపై బాధిత యువతి తల్లిదండ్రులు పెదవి విరిచారు. తమ న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మేం ఇక్కడికి న్యాయం కోసం వచ్చాం. ఇది చాలా గుడ్డి తీర్పు అని వ్యాఖ్యానించారు.

## భారత ఎన్నికల విధానాన్ని మార్చాలి

- వోట్ల శాతం ఆధారంగా చట్టసభల్లో పార్టీలకు సీట్లు కేటాయించాలి
- 32 శాతం వోట్లు సాధించిన వారు ప్రభుత్వం నడపడం విడ్డూరం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

వేములవాడ నవంబర్ 07 (ప్రజా మంటలు): రాజకీయ పార్టీలకు రాష్ట్రంలో, దేశంలో పోలైన మొత్తం ఓట్ల శాతాన్ని బట్టి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే విధానం రావాలని, దేశ వ్యాప్తంగా ఈ అంశంపై చర్చ జరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ విజయం సాధించిన అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రక్రియ అంశంపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు వినోద్ కుమార్ సమాధానాలు ఇచ్చారు. భవిష్యత్ తరాలకు మెరుగైన ఎన్నికల వ్యవస్థను అందించేందుకు భారత ఎన్నికల ప్రక్రియలో సమూల మార్పు రావాల్సిన అవసరం వినోద్ కుమార్ అభిప్రాయ పడ్డారు. కేవలం 32 శాతం ఓట్లు సాధించి బీజేపీ తరఫున నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని, 60 శాతానికి పైగా ప్రజలు బీజేపీని తిరస్కరించినా, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిందని, మెజారిటీ ప్రజలు తిరస్కరించిన పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా నిలుపుదల చేయడానికి అనుగుణంగా, ఎన్నికల ప్రక్రియలో మార్పులు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వినోద్ కుమార్ అన్నారు.

రాజకీయ పార్టీలకు పోలైన ఓట్లను బట్టి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే స్థితికి భారతదేశం కూడా చేరుకోవాలని, ఈ విషయంలో దేశ వ్యాప్తంగా విస్తత చర్చ జరగాలని, మేధావులు ఆలోచించాలని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా రాష్ట్రంలోని దేవాలయాలను కూడా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అభివద్ధి చేస్తోందని, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వినోద్ అన్నారు. ఆలయ అభివద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి త్వరలో సమీక్షిస్తారని తెలియజేసి, 'దక్షిణ కాశీ'గా పేరొందిన వేములవాడ పుణ్యక్షేత్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వినోద్ కుమార్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న నిర్మాణానికి ఎలాంటి విఘాతం కలగకుండా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

## వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పాలనను అంతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరపడ్డాయని.. టీఆర్ఎస్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇదిలావుంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర అంత్యంత కీలకం అని .కిషన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిని ప్రోత్సహించే జర్నలిజం మీద దృష్టి పెట్టాలన్నారు. నెల్లూరులో పత్రికా సమాచార కార్యాలయం వారి వార్తాలాప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలను దీని ద్వారా తెలుసుకోవచ్చని సూచన చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల గురించి ప్రస్తావించిన కేంద్ర మంత్రి ప్రజాస్వామ్య నాలుగో స్థంభంగా అభివృద్ధి కార్యక్రమాల అనుసంధానకర్తలుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజలకు మేలు చేసే ఉద్దేశమే అందులో ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యలు ఎదురైనా పాత్రికేయుల చొరవతో వాటిని సరిదిద్దవచ్చని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.పాత్రికేయులు, పోలీసులు, రాజకీయనాయకులకు పండుగలు, సెలవులు ఉండవని, సమాజం కోసం ఎవరి స్థాయిలో వారు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తూ ఉంటారన్న ఆయన, ఈ క్రమంలో పాత్రికేయుల పాత్ర మరింత కీలకమైనదని తెలిపారు. వైద్యులు ఆరోగ్య సంరక్షణ, ఉపాధ్యాయులు విద్యాబోధన.. ఇలా ఒక్కొక్కరు తమ తమ బాధ్యతలు నిర్వహిస్తున్నా... పాత్రికేయులు మాత్రం సమాజాన్ని జాగృతం చేయటంతో పాటు, ప్రజలు - ప్రభుత్వం మధ్య వారధిగా విలక్షణమైన బాధ్యతను నెత్తిన వేసుకుని పని చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాల గురించి పాత్రికేయులకు తెలియజేసే సంకల్పంతో వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పత్రికా సమాచార కార్యాలయాన్ని అభినందించిన ఆయన, ప్రభుత్వ పథకాలు ఏమున్నాయి, వాటి ద్వారా ప్రజలు ఎలా లబ్ధి పొందాలి, ఏయే డాక్యుమెంట్లు అవసరం, ఎవరు అర్హులు, లబ్ధి పొందలేని వారికి ఇతర పథకాలు ఉన్నాయా లాంటి విషయాలను తెలియజేసేందుకు పాత్రికేయులు చొరవ తీసుకోవాలని సూచించారు. విమర్శించడం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమన్న ఆయన, తెలుసుకుని విమర్శించాలి, మంచి కార్యక్రమాలను అభినందించాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమ విజయంలో ప్రజలు, పాత్రికేయులు పోషించిన పాత్రను ఈ సందర్భంగా ప్రస్తావించిన కేంద్ర మంత్రి, అందరూ కలిసి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రచురిస్తున్న పక్షపత్రిక న్యూ ఇండియా సమాచార్ గురించి కిషన్ రెడ్డి ప్రస్తావించారు. రాజకీయాలకు తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలన్నింటికీ ఈ పత్రిక తెలియజేస్తుందని, ఇందులో సమాచారం తెలుసుకోవచ్చని, విమర్శించడానికి కూడా ఈ పుస్తకం పనికొస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విలేకర్లు మరింత జాగృతమై ఉండాలని, అక్కడి ప్రజలకు ప్రభుత్వ పథకాల వివరాల గురించి తెలియజేసి, వారి వెనుక అండగా నిలబడాలని, ఇది పాత్రికేయులే గాక, ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, స్వచ్ఛ భారత్, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మిషన్ ఇంద్ర ధనుష్, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన్, సాయిల్ హెల్త్ కార్డ్, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన వంటి పథకాల గురించి ప్రస్తావించిన ఆయన, రాజకీయలు, పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేందుకు ప్రతి ఒక్కరి చొరవ అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా అభివృద్ధిని ప్రోత్సహించే పాత్రికేయానికి పెద్ద పీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణ రెడ్డి, శిక్షణా ఐ.ఎ.ఎస్. అధికారి కుమారి విద్యాధరి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ సహా నెల్లూరుకు చెందిన పలువురు అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వైకుంఠ చతుర్దశి వేడుకలు

**జగిత్యాల నవంబర్ 07 (ప్రజామంటలు):** కార్తీక మాసం హరిహరాదులకు ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో వచ్చే కార్తీక శుద్ధ చతుర్దశి "వైకుంఠ చతుర్దశి" అని పిలుస్తారు. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు ఈ రోజున శివుని పూజించినట్లు





పురాణాలు చెబుతున్నాయి. ఈరోజు అత్యంత విశిష్టమైనదిగా భావిస్తారు. పూజ అనంతరం వత్తులు వెలిగిస్తారు. ఈ సందర్భంగా సోమవారము జగిత్యాల బ్రాహ్మణ వీధిలోని శ్రీరామ మందిరంలో హరిహరాలయంలో ఉసిరిక వృక్షం కింద మహిళలు సామూహికంగా ధాత్రి నారాయణుని పూజించి తులసి గోపాలకృష్ణుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీప దానాలు, కూష్మాండ దానాలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కళ్యాణ వేడుకలు నిర్వహించారు. శ్రీ తులసి గోపాలకృష్ణ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఈ సందర్భంగా సంప్రదాయ సిద్ధంగా అలంకరించారు. శ్రీరామ మందిరంలో ఆలయ ప్రధాన అర్చకులు బట్టాజి గోపాల్ శర్మ వైదిక క్రతువులు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదము, ఆశీర్వచనము, కల్యాణ అక్షింతలను అందజేశారు.



జగిత్యాల పట్టణ 1వ వార్డ్ కు చెందిన సి.హెచ్. నరేష్ కు రూ. 36 వేలు, రూ. 45వ వార్డ్ కి చెందిన లావణ్యకు రూ. 58 వేలు, ఎస్ రాహుల్ కి రూ. 52 వేలు, 6వ వార్డ్ కి చెందిన కమల కు రూ. 40 వేలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారుల ఇంటి వద్ద అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

## ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ క్రాష్ కోర్స్ రెండో బ్యాచ్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొప్పుల

**జగిత్యాల నవంబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ 5నెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ కార్యక్రమం (2వ బ్యాచ్ )



ప్రారంభించి, కోచింగ్ విద్యార్థులకు నోట్ బుక్ లు, దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, కౌన్సిలర్ పద్మావతి, రాజ్ కుమార్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ప్రశాంత్ రావు, ఆరుముల్ల పవన్, జుంబర్థి శంకర్, దుమాల రాజ్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రజాప్రతినిదులు

**జగిత్యాల నవంబర్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములో టీయూఎఫ్ ఐడిసి రూ. 3 కోట్ల 36 లక్షల నిధులతో చేపడుతున్న బైపాస్ రోడ్ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, మున్సిపల్




చైర్పర్సన్ డా. భోగ శ్రావణి. అనంతరం పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చెయ్యాలని అధికారులని మరియు కాంట్రాక్టర్స్ ని అదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గుగ్గిల హరీష్,అల్లే గంగసాగర్, నాయకులు వల్లెపు మోగిలి,కొలగని సత్యం, భరత్, ఏఈ అనిల్ కుమార్, కార్యాలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాస సోమవార వేడుకలు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి నవంబర్ 07 (ప్రజామంటలు):** కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక సోమవారం క్షేత్రానికి అధిక భక్తులు క్షేత్రానికి ఆరుచెంచారు. ఉదయాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాలయాలకు తరలి వెళ్ళారు. వేకువ



సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కార్తీక మాసాంతర్గత పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ, ఈ మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం పురాణ పఠనం, శ్రవణం, దీపారారనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం కాగా, ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాలు చివరి రోజులు కావస్తున్నందున భక్తుల సంఖ్యపెరుగుతున్నది.

**కార్తీక సోమవార ప్రత్యేకత :**

కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఈ ఉంది. శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రియ కర మైన దినం. జాతికుల రహితంగా ఈరోజంతా ఉపవాసం ఉండి నదీ స్నానమాచరించి, శక్తికొద్దీ దాన ధర్మాలు చేసి, శివుని బిల్వ పత్రాలతో పూజించి, అభి షే షేకించి, అధమంగా రాత్రి నక్షత్ర దర్శన అనంతరం భజించి, భుజించి రాత్రంతా జాగరణ చేసి, పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది. సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో, అవిసె నూనెతో, విప్పనూనెతో అధమంగా ఆముదంతో దీపాలు వెలిగించాలని శాస్త్ర వచనం. ఈ నేపథ్యంలోనే నదీస్నానం, దైవ దర్శనార్థం జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర నదీ జలాలను తెచ్చి స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు, ప్రసన్నాంజనేయ శ్రీదామలింగేశ్వరాలయాలలో ఉదయం 5గంటల నుండి ప్రత్యేక ఆర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు పాల్గొన్నారు. మొక్కులు తీర్చు కున్నారు. దేవస్థానంలోని ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొనరించారు. భక్తిపార్శ్యంతో ముత్తయిదువలు ఉసిరిక చెట్టుచుట్టూ సనాత అచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు అర్పణ కై వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో రొప్పులలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగే శ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయసిద్ధ పూజలను నిర్వహించారు. ఘనంగా వైకుంఠ చతుర్దశి వేడుకలు పంచపర్వాల చతుర్థ దినాన విష్ణువు శంకరుని పూజించడానికి వైకుంఠాన్ని వీడి వెళ్ళడం జరిగిందన్న పురాణ కథనం ఆధారంగా వైకుంఠ చతుర్దశిగా పిలువబడే కార్తీక శుద్ధ చతుర్ధశిని పురస్కరించుకుని భక్తులు గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు.

### ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చే చర్యలకు నిరసనగా

# నవంబర్ 15న రాష్ట్ర స్థాయి సెమినార్

**జనగామ నవంబర్ 07 (ప్రజామంటలు):** దశాబ్దాల పోరాటం ఫలితంగా యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను ప్రస్తుత బీజేపీ కేంద్ర ప్రభుత్వం నీరుగార్చే చర్యలను వేగవంతం చేస్తున్నదని, బడ్జెట్లో కేటాయింపులు తగ్గించడం, మెటీరియల్ కాంపోనెంట్ ను పెంచడం, పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా తత్సారం చేయడం వంటి చర్యలతో కూలీలకు ఈ చట్టాన్ని దూరం చేసే కుట్ర పన్నుతున్నదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి ఎదునూరి వెంకట్రాజం ఆరోపించారు. జనగామ జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 1,20,000 కు పైచిలుకు జాబ్ కార్డులు కలిగి ఉండి, నాలుగు లక్షల మందికి పైగా నమోదైన గ్రామీణ పేదల పథకం కొనుగోలు శక్తిని పెంచేదిగా ఉంటూ వ్యవసాయ పనులు దొరకని సమయంలో వీరికి ఉపాధిని కల్పిస్తూ ఉన్న ఈ పథకంలో మరిన్ని మెరుగులు దిద్దాలని, సంవత్సరంలో 200 రోజుల పని దినాలు కల్పించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్టు దిన కూలి 600 కు పెంచాలని, పనిచేసే చోట సౌకర్యా లు కల్పించాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మేట్లకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. నవంబర్ 15వ తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో రాష్ట్రస్థాయి సెమినార్ కు కేరళ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రావు , సంఘం అఖిల భారత కార్యదర్శి బి. వెంకట్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఆఫీసు బెరర్లు వెన్నపూస కుమార్, పోత్కనూరి ఉపేందర్, సోమ సత్యం, గంగాపురం మహేందర్ లతో పాటు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సాంబరాజు దుర్గాప్రసాద్, రెడ్డి రాజుల నారాయణ, మబ్బు వెంకటేష్, ఆనందం, కాకర్ల బాబు, ఈదునూరి యాకయ్య, కన్నెబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో గాయపడ్డ సాటి గల్ఫ్ కార్మికుడికి ఆర్థిక సహాయం

- **వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం చేసిన దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి**

**గొల్లపల్లి నవంబర్ 07 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన నాగుల సంతోష్ ఆరు నెలల క్రితం అప్పుచేసి గల్ఫ్ బాట పట్టాడు, గత కొన్నిరోజుల క్రితం పనికి వెళ్లి వస్తుండగా జరిగిన ప్రమాదం లో ఒక కాలు విరిగి ఇంకో కాలుకు గాయం అయ్యి నడవలేని స్థితిలో ఉన్న సంతోష్ కు శ్రీరాముల పల్లి గ్రామస్థులు అంతా కలిసి మెరుగైన చికిత్సకోసం ఇంటికి పంపించారు, రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం, ఒకవైపు దుబాయ్ రావడానికి చేసిన అప్పు కట్టలేని పరిస్థితి మరియు వైద్యానికి కావలసిన ఖర్చులు, ఈ విషయం సేవాసమితి సలహాదారులు బొడ్డుపెల్లి లింగన్న సేవాసమితి దృష్టికి తీసుకురాగా సాటి గల్ఫ్ కార్మికుడి పరిస్థితికి చలించిన దుబాయ్ ఎల్లాల సేవా సమితి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేయడానికి సేవా సమితి సభ్యులు శ్రీరాములపల్లె లోని సంతోష్ ఇంటికి వెల్లి అతడికి ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు %ఉ% నర్సింహునిపేట సర్పంచ్ బాబుస్వామి, సేవాసమితి సౌదీ అధ్యక్షుడు శేఖర్ ఎల్‌డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ మల్యాల, కిషన్ పీసారి, వినీత్, మరియు శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన గడ్డం రాజేందర్



రెడ్డి, బొడ్డుపెల్లి సత్తయ్య, నోముల స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాగుల సంతోష్ ను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

జగిత్యాల లోని ఎల్.ఎల్. గార్డెన్స్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. వెంట బీట్ బజార్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ పద్మావతి, ఎఫ్.సి.ఎస్. డైరెక్టర్ పవన్, జంబర్తి శంకర్, తదితరులు ఉన్నారు.



## పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ

**కథలాపూర్ నవంబర్ 08 (ప్రజామంటలు):** పెగ్గెర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థులు క్రీడా సామాగ్రి బహూకరించారు. పెగ్గెర్ల



జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 2007-08 ఏడవ తరగతి విద్యార్థులు పాఠశాలలో సోమవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర బాబుకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాధ, తిరుపతి ఆంజనేయులు, సరస్వతి, నరసింహులు, రాజేష్, రాజ్ కుమార్, విద్యార్థులు విజయ్, బానుచందర్, గంగాధర్, దశరథం, మహేష్, మహేందర్, శేఖర్, రమేష్, మహేష్, గణేష్, రాజేందర్, మహేందర్, వెంకటేష్, సురేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్

**ఎల్కతుర్తి నవంబర్ 08 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని దామెర, చింతలపల్లి, ఎల్కతుర్తి, కోతులనడుమ గ్రామాలలో వడ్ల



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఎంపీపీ మేకల స్వప్న సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ పాల్గొన్న వైస్ ఎంపీపీ తంగడ నగేష్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, తెరాస రాష్ట్ర నాయకులు గోళ్లే మహేందర్, ఆయా గ్రామాల సర్పంచ్లు నిరంజన్ రెడ్డి, రజిత దేవేందర్రావు, కుడితాడి అనిత రాజు, ఎంపిటిసిలు వేముల రజిని వెంకన్న, చెవుల కొమురయ్య, బొంకూరి రజిత, కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్, అల్లకొండ రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండల నర్సింగాపూర్ కు చెందిన ఆర్మీ మేజర్ ఎం.డి. అజీముద్దిన్ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ, సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, ఎంపీటీసీ మహేష్, మాజీ సర్పంచ్ నరేష్, నర్సింగాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం గంగారెడ్డి, నాయకులు తిరుపతి, కుడుకల లక్ష్మణ్, మల్లేశం గౌడ్

## గుత్తేదారుల అసమర్థత ధోరణి వాహనదారులకు ఇబ్బంది

**వెన్కేపల్లి-సైదాపూర్ నవంబరు 07 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం వెన్కేపల్లి, దుద్దెనపల్లి మధ్య గల ప్రధాన రహదారి మీద విద్యుత్ ఉపకేంద్రం వద్ద కాలువ సంబంధిత పైపులైన్ మరమ్మత్తుల



నిర్మాణ క్రమంలో గుత్తేదారులు సరియైన పని తీరును వ్యవహరించక పోవడం వల్ల దారిలో గుంతలు ఏర్పడడంతో వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు చేరి గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రయాణికుల అవస్థలను చూసి తన వంతు విధి నిర్వహణగా వెన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్. గుత్తేదారులుస్వలాభం చూసుకొని చేతివాటాన్ని చూపించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సాయంతో కొండ గణేష్ తన వంతు విధులను నిర్వర్తిస్తూ రోడ్డు మరమ్మతులను చేకూర్చారు. పై విషయంపై వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## నేషనల్ హైవే భూసేకరణ
# వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లే గ్రామాల వద్ద నాలుగు లైన్ల రోడ్లు, స్ట్రీట్ లైట్స్, సైడ్ డ్రైన్లు, రేలింగ్, ఫుట్‌పాత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ఆర్అండ్‌బీ అధికారులతో మంత్రి మెదక్ - సిద్ధిపేట హైవేకు సంబంధించి రీచ్-1, రీచ్-2 పనులపై సమీక్షించారు. రీచ్ -1 నేషనల్ హైవే సిద్ధిపేట జిల్లాలోని పోతారెడ్డిపేట్ నుంచి రంగధాంపల్లి బ్రిడ్జి వరకు, రీచ్ -2 నేషనల్ హైవే మెదక్ జిల్లాలో మెదక్ టౌన్ నుంచి నిజాంపేట వరకు నిర్మాణం సాగనున్నట్లు మంత్రి తెలిపారు. మెదక్ నుంచి సిద్ధిపేట వరకు రూ.882.18 కోట్లతో, 69.97 కిలోమీటర్ల వరకు 4 లైన్‌రోడ్, మెదక్ జిల్లాలో 33.676 కిలోమీటర్లు, సిద్ధిపేటలో 36.302 కిలోమీటర్లలో నాలుగు వరుసల రోడ్డు వేయనున్నట్లు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లాలో పోతిరెడ్డిపేట్, అక్బర్ పేట్, చిట్టాపూర్, హబ్సీపూర్, ధర్మారం, తిమ్మాపూర్, ఇర్కోడు, బూరుగుపల్లి గ్రామాలతో పాటు సిద్ధిపేట పట్టణ పరిధిలో.. మెదక్ జిల్లాలో టౌన్‌తో పాటు పత్తూరు, అక్కన్నపేట్, రామాయంపేట్, కోనాపూర్, నందిగామా, నిజాంపేట్ గ్రామాలలో నాలుగు వరుసల రోడ్లు వస్తాయని.. దాంతో ఆయా గ్రామాల రూపురేఖలు మారనున్నట్లు పేర్కొన్నారు. నేషనల్ హైవే రోడ్డు సాగే గ్రామాల వెంట 4 లైన్ రోడ్, స్ట్రీట్ లైట్స్, ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా రేలింగ్, ఇరువైపులా వర్షపు నీరు నిలువకుండా సైడ్ డ్రైన్లు, ఫుట్ పాత్‌లు నిర్మించాలని మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్ధిపేటలో ఎన్‌సాన్‌పల్లి జంక్షన్ నుంచి రంగధాంపల్లి బ్రిడ్జి వరకు రెండు వరుసల రోడ్డుతో పాటు ఇరు వైపులా స్థానిక ప్రజల సౌకర్యార్థం సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్‌సాన్‌పల్లి సర్కిల్ వద్ద వెహికల్ అండర్ పాస్, సిద్ధిపేటలో హైదరాబాద్ - కరీంనగర్ - రామగుండం రోడ్ వద్ద వెహికల్ ఓవర్ పాస్ నిర్మించనున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు పేర్కొన్నారు. మెదక్‌లో రామాయంపేట ఎన్‌హెచ్ 44ను క్రాస్ చేసేందుకు వెహికల్ అండర్ పాస్, గజ్వేల్ రోడ్‌లో రామాయం పేట సమీపంలో మరో వెహికల్ అండర్ పాస్ నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్కన్నపేట వద్ద వెహికల్ ఓవర్ పాస్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. మెదక్ జిల్లాలో అక్కన్నపేట్ వద్ద రైల్వే ట్రాక్ ఉండటంతో అక్కడ వాహనాల పోయేందుకు రైల్ అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు మంత్రికి తెలిపారు. రోడ్ నిర్మాణంతో సిద్ధిపేటలో నాలుగు మేజర్ జంక్షన్లు, 19 మైనర్ జంక్షన్లు మెదక్ జిల్లాలో నాలుగు మేజర్ జంక్షన్లు, 15 మైనర్ జంక్షన్లు అభివృద్ధి కానున్నాయని వివరించారు. రామాయంపేటలో 2.65 కిలోమీటర్లు బైపాస్ రోడ్ రానున్నట్లు మంత్రికి వివరించారు. ఆర్‌యూబీలు, ఆర్‌వీఓబీలు నిర్మించే చోట్ల వర్షాకాలంలో నీరు నిలువకుండా చూడాలని, అందుకు అనుగుణంగా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైవేలతో గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ నేషనల్ హైవే విభాగం ఈఈ ధర్మారెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు, నిర్మాన సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.మధ్యలో ఎన్నికల కోడ్ వస్తే వర్సిటీల్లో నియామక ప్రక్రియలు నిలిచిపోయే అవకాశం ఉందని గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు సంబంధించిన అంశంపై గవర్నర్ తమిళిసై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి




కూడా లేఖ రాశారు.యూనివర్సిటీల ఉద్యోగ ఖాళీలను కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయడం చెల్లుబాటు అవుతుందా ? కాదా ? అనే దానిపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అభిప్రాయాన్ని కూడా గవర్నర్ కోరారు. వాస్తవానికి కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు బిల్లును వర్షాకాల సమావేశాల సందర్భంగా సెప్టెంబరు 13నే రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తర్వాత దాన్ని అసెంబ్లీ సచివాలయం నుంచి గవర్నర్ ఆమోదానికి పంపారు. సాధారణంగానైతే ఉభయసభలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ వారంలోగా సంతకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. అనంతరం న్యాయశాఖ గెజిట్లు విడుదల చేయగానే ఆ బిల్లులు అమల్లోకి వస్తాయి. యూజీసీకి కూడా గవర్నర్ తమిళిసై లేఖ రాసారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా రిక్రూట్‌మెంట్ల చెల్లుబాటుపై అభిప్రాయం ఆమె కోరారు. ఉద్యోగాల భర్తీని ప్రభుత్వం పట్టించుకోవట్లేదని గవర్నర్ తమిళిసై లేఖలో పేర్కొంది.

## అభివృద్ధి సంక్షేమంలో
# దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని సీఎం కేసీఆర్ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారన్నారు.



వర్షాలు తగ్గినందున పాడైన రోడ్లను బాగు చేయాలని ఆదేశించారన్నారు. అందులో భాగంగా నాగారం నుంచి నందుపల్లి వరకు రూ.30 లక్షలు, నందుపల్లి నుంచి తండా వరకు రూ.28.లక్షలతో, పడమటి తాండాలో రూ.34 లక్షలు రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యా యన్నారు. పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు- మన బడి కార్యక్రమం కింద 12 అంశాల్లో మొదటి విడుతలో రూ.3500కోట్లతో 9వేల పాఠశాలల్లో పనులు చేపడు తున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 464 పాఠశాలల్లో మొదటి విడుతలో రూ.200కోట్లు వెచ్చించి పనులు చేపడుతున్నామన్నారు. మహేశ్వరం మండలంలో 19 పాఠశాలలు ఈ పథకం కింద రూ.5.19 కోట్లు వెచ్చించి పనులు చేపడుతున్నట్లు వివరించారు.

## కాశ్మీర్‌లో దట్టమైన మంచు

### మంచుతో రాకపోకలకు అంతరాయం

**శ్రీనగర్,నవంబర్7(ప్రజామంటలు):** జమ్ముకశ్మీర్‌లో దట్టంగా మంచు పడుతోంది. శ్రీనగర్ లేహ్ హైవేపై మంచు పేరుకోవడంతో రోడ్డు క్లోజ్ చేశారు. పూంచ్, రాజోరీ జిల్లాలను కలిపే మొఘల్ రోడ్‌లో రెండో రోజు కూడా ట్రాఫిక్ నిలిపేశారు. శ్రీనగర్ సోనా, మార్గ్ గుమారీ రూట్ లలోనూ వాహనాల రాకపోకలు బంద్ అయ్యాయి. సోనామార్గ్ దగ్గర దట్టంగా మంచు కురుస్తోంది. భవనాలపై ఎక్కడ చూసినా తెల్లటి మంచు కనిపిస్తోంది. వివిధ శాఖలకు చెందిన సిబ్బంది ట్రక్కులతో రోడ్లపై మంచును క్లియర్ చేస్తున్నారు. మెహర్ ప్రాంతంలో మంచు గడ్డలు పడుతున్నట్టు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. జమ్ము-శ్రీనగర్ హైవేపై ప్రయాణం చేసేవారు ముందుగా స్టేటస్ తెలుసుకున్నాకే బయల్దేరాలని సూచించారు. అందుకోసం ట్రాఫిక్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు.

# ధనం చుట్టూ తిరిగిన మునుగోడు ఉప ఎన్నిక

### ఆడి ఓడిన బిజేపి- ఆశలన్నీ అడియాశలేనా ?

(శ్రీ నర్సన్)

తెరాస విజయ దంకా మోగించిన మునుగోడు ఉపఎన్నిక మొదటి నుంచి ధనం చుట్టూ తిరిగింది. అసలు ఉపయోగమే ధనం కారణంగా వచ్చిందని విశ్లేషకులు అంచనా వేయడం జరిగింది. మునుగోడు ఎన్నికల ఓడిపోయిన బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉండి బిజెపి అధిష్టానం 18 వేలకోట్ల కాంట్రాక్టు ఇచ్చిన కారణంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నిక రావడానికి కారణమయ్యాడని తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులతోపాటు వారు ఇతర పార్టీల నాయకులు కూడా ఆరోపించడం జరిగింది. ఇది వచ్చిన ఉప ఎన్నిక కాదని తెచ్చిన ఉప ఎన్నికైన అని తెరాస రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ స్వయంగా ఒక సందర్భంలో చెప్పడం అందరికీ తెలిసిన విషయమే ఇదే విషయాన్ని గట్టిగా ప్రచారం చేస్తూ నల్గొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డికి 18 వేల కోట్లు ఇవ్వకుండా నియోజకవర్గానికి కేటాయిస్తే తాము పోటీ నుంచి తప్పుకుంటామని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ రకంగా మునుగోడు ఉప ఎన్నిక తల నుంచి ధనం చుట్టే తిరిగింది. ఎన్నికకు ధనమే ఇంధనంగా మారి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పదివేల ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని ఓపెన్ ఓడించడం జరిగింది. ఈ ప్రాంతంలో దాదాపు 350 కోట్ల మేరకు మద్యం అమ్మకాలు జరగాయంటే ఇక్కడ ధనం ఏరులై పారిందని మద్యం ఏరులై పారిందని వేరే చెప్పనక్కర్లేదు. ధనం అంటే ఓటర్లకు ప్రలోభ పెట్టి ఇవ్వడమే కాకుండా ఇక్కడ ప్రచారం కోసం చేసిన పార్టీల లెక్కలు కూడా ధనం ఖర్చుకిందుకే వస్తాయని చెప్పవచ్చు.

ఉప ఎన్నిక ప్రకటించక ముందే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరుతాడని గట్టిగా నమ్మిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికకు నెల రోజుల ముందు నుంచే ఎట్టి పరిస్థితుల్లోనూ తెరాస గెలవాలని గట్టి వ్యూహం రచించడం జరిగింది. పక్కా ప్రణాళిక ప్రకారం మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులను తెలంగాణ రాష్ట్రం మొత్తం నుంచి తెప్పించి మునుగోడు నియోజకవర్గంలో దాదాపు నెల రోజులు షాంపూ వేయించి విస్తృత ప్రచారం చేయడం జరిగింది.

ఇందుకు ఎంత ధనం డబ్బు ఖర్చు ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అలాగే మంత్రి హరీష్ రావు కేటీఆర్ రోడ్ షోలు. స్వయంగా ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు ఎంత ప్రజాధనం




కర్చవడానికి కారణమైందో కూడా వేరే చెప్పనవసరం లేదు. మునుగోడు ఉప ఎన్నికకుగాను తెరాస అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బి ఫాం తో పాటు 50 లక్షల చెక్కు ఇచ్చిన తెరాస ముఖ్యమంత్రి డబ్బుతోనే ఎన్నికను ప్రారంభించినట్టుగా విశ్లేషకులు అభిప్రాయం.

అలాగే ఈ ఎన్నికలు తన ప్రవాహాన్ని నిరూపిస్తూ 8 కోట్ల రూపాయల నగదు మరియు బంగారం ఇక్కడ పట్టుబడడం జరిగిందని ఎన్నికల అధికారులు పోలీసుల ద్వారా తెలిసింది. ఒక తెరాస ఏ కాదు ప్రధానంగా పోటీపడ్డ బిజెపి కూడా ధనాన్ని విపరీతంగా ఖర్చుపెట్టినట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నిక సందర్భంగా లీక్ అయిన ఎన్నో వీడియోలు అలాగే నాయకుల అభిప్రాయాలు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తలు ఇక్కడి ధన ప్రవాహానికి సాక్షి భూతంగా చరిత్రలో నిలిచిపోనున్నాయి

ఇంత ఖర్చు పెట్టి ఎన్నికలను అపహాస్యం చేసినందుకు ఎంతో గొప్పగా చెప్పుకునే మన ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్ట పాలు చేసినందుకు ఎవరిని తప్పు పట్టాలో అర్థం కాని పరిస్థితి. ప్రధాన అభ్యర్థులు ఇద్దరు పోటాపోటీగా గెలుపు కోసం ప్రయత్నించి అన్ని రకాల గా ధనం వెచ్చించి ఓటర్లకు డబ్బు ఇవ్వడం కర్తలకు ప్రచారకర్తలకు ప్రచారానికి డబ్బు వెచ్చించడం రోజుల తరబడి సమావేశాలు నిర్వహించడం ఎంతో డబ్బు ఖర్చు కావడానికి కారణమైంది. అందువల్ల ఈ మునుగోడు ఉప ఎన్నిక ధనం చుట్టూ మాత్రమే తిరిగిందని ధనం కారణంగానే గెలుపు ఓటములు నిర్ణయించబడ్డాయని చెప్పవచ్చు.

బాగా ఎన్నిక జరిగిన మునుగోడు నియోజకవర్గంలో మండలాలు ఉండగా రెండు మున్సిపల్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 25 వేల మంది పరిసరాల చుట్టూ నివసిస్తూ ఇక్కడి ఓటర్లుగా ఉన్నారు మరి వీరందరికీ కూడా ఎంతో కొంత డబ్బు అని ఉందని వార్తల ద్వారా తెలుస్తున్నది. మునుగోడు ఉప ఎన్నికల్లో వెచ్చించిన డబ్బు ధనం చూసి చూసి ప్రజాస్వామ్యవాదులు ఇస్తూపోయే పరిస్థితి. రానున్న కాలంలో ఎన్నికల్లో గెలవాలన్నా ప్రీతంగా ధనం కావాలన్నది మునుగోడు ఉప ఎన్నిక నిరూపిస్తున్నది. ఒక ధనం ఖర్చు చేయడమే కాకుండా ప్రధానంగా పోటీపడ్డ పార్టీలు ముఖ్యమంత్రి మంత్రులు ఇక్కడి నియోజకవర్గ అభివృద్ధికి హామీలు నియోజకవర్గంలోని పట్టణాలను దత్తత తీసుకుంటామని హామీలు ఇవ్వడం అలాగే చండూరును రెవెన్యూ కేంద్రంగా చేస్తామని హామీ ఇవ్వడం అధికార పార్టీ ఇచ్చిన ఎన్నో హామీలు మా దగ్గర కూడా ఎన్నిక జరిగితే బాగుండు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే బాగుండు ప్రజలు అభిప్రాయపడే స్థాయికి వచ్చింది. రాజీనామాలు చేయండి ఉపఎన్నిక వస్తే మా నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలకు మేలు జరుగుతుందని నియోజకవర్గాల్లో కొన్ని డిమాండ్లు వస్తున్నాయంటే, పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. ఏది ఏమైనా ఇలాంటి పరిస్థితి మరో ఎన్నికలు రాకుండా చూసుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం అన్ని పార్టీలకు కనీస బాధ్యత.

ఇకపోతే మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన ఉప్పుతో తెలంగాణ రాష్ట్ర సమితి దాని అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక దేశస్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టి అవకాశం ఏర్పడింది. మునుగోడు లో గెలిస్తే జాతీయస్థాయిలో భారతీయ రాష్ట్ర సమితికి పునాదిరాయి పడినట్టేనని కెసిఆర్ స్వయంగా ఎన్నికల సభలో ప్రకటించడం ఎందుకు ఉదాహరణ. అందువల్ల కెసిఆర్ త్వరలో జరగనున్న గుజరాత్ హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలపై దృష్టి సారిస్తారని అవసరమైతే స్వయంగా పోటీ చేయడము లేదా అక్కడ ప్రతిపక్ష పార్టీలకు తమకు సహకరించే పార్టీలకు సహకరించడం కేసీఆర్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. మరి కెసిఆర్ త్వరలోనే ఢిల్లీ వెళ్తారని అంటున్నారు కాబట్టి ఆయన ఢిల్లీ వెళితే అక్కడ భారతీయ రాష్ట్ర సమితి యొక్క మళ్లీ అడుగు పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## ధర్మపురిలో నేత్రపర్వంగా అనంత దీపారాధన

(మొదటి పేజీ తరువాయి)



వందలాదిమంది దాతల చేయూతతో, వేలాది మంది భక్తుల భాగ స్వామ్యంతో, మహిళలు, విద్యార్థుల సహకారంతో కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. అపురూపంగా బ్రహ్మ పుష్కరిణి మెట్లపై వివిధ ఆకఅతులతో, కోనేటి నీటిపై ఏర్పాటు గావించిన దీప కాంతులతో పౌర్ణమి చంద్రుని ఆహ్వానించిన, పౌరాణిక ప్రాధాన్యతను సంతరించుకున్న చారిత్రిక ఘట్టాన్ని అశేష భక్తజనం కన్నులారా గాంచి తరించారు. మునుముందుగా పుష్కరిణి మధ్య భాగాన గల భోగ మండపంలోని వేదికపై లక్ష్మీ నారసింహుల చిత్ర పటాన్ని ఉంచి, ఆస్థాన వేద పండితులు బజ్జా రమేశ శర్మ నేతృత్వంలో, ఆలయాల అర్చకులు, వేద మూర్తులు సాంప్రదాయ పద్ధతిలో విధివిధానంగా కలశ గణ పతి పూజ, పుణ్యాహవాచనంతో ప్రారంభించి లక్ష్మీదే వికి విశేష పూజలు గావించిన అనంతరం ఇరుకైన మార్గంగుండా వేలాదిమంది భక్తులు వెళ్ళి దీప కాంతులలో, ప్రత్యేక పూజాది కార్యక్రమాలలో భాగ స్వాములై, తీర్థ ప్రసాదాదులను గ్రహించి, దైవ ప్రార్థ నలు చేశారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యుల పర్యవేక్షణలో, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది నిర్వహించగా, జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహాలత, కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మహిళా కమిషన్ సభ్యులు రేవతి రావు, బుగ్గారం జెడ్పీటీసీ రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, పలువురు ప్రముఖులు, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గన్నారు. ధర్మపురి క్షేత్ర పండితులు రమేశ శర్మ, ఉప ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు కార్తీక పౌర్ణమి పర్వదిన, దీపాలంకార ప్రాముఖ్యతను వివ రించారు. ధర్మపురి సిఐ కోటేశ్వర్, ఎస్ఐ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గోదావరి హారతి కార్యక్రమం సప్రదాయ రీతిలో నిర్వహించి నదిలో దొప్పలలో దీపాలను వెలిగించి వదిలి పెట్టారు.



## గంప గోవర్ధన్‌ను
# పరామర్శించిన కెటిఆర్

**కామారెడ్డి,నవంబర్7(ప్రజామంటలు):** ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. గంప గోవర్ధన్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ నెల 3న గురువారం గంప గోవర్ధన్ మాతృమూర్తి రాజమ్మ అనారోగ్యంతో మరణించారు. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కామారెడ్డి జిల్లా, బిక్కనూరు మండలంలోని గంప స్వగ్రామం బస్వాపూర్‌లో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.ఈ క్రమంలో మంత్రి కేటీఆర్ గంప గోవర్ధన్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వెంట మరో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, టెస్కాబ్ చైర్మన్ రవీందర్రావు, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సమస్యలను తన కళ్లతో చూస్తున్నా...

(మొదటి పేజీ తరువాయి)

సంతోషంగా లేదని తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్యం దయనీయ పరిస్థితిలో ఉందని, మీ భూములపై టీఆర్ఎస్ ప్రభుత్వం పెత్తనం చేస్తోందని దుయ్యబట్టారు. మీ హక్కుల్ని రాష్ట్ర ప్రభుత్వం హరిస్తోందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మారుస్తామని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణలో విద్యావ్యవస్థను టీఆర్ఎస్ ప్రభుత్వం అమ్మేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేసీఆర్, మోడీ కలిసి పనిచేస్తున్నారన్న రాహుల్... పార్లమెంట్‌లో మోడీ తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు కేసీఆర్ మద్దతు ఇస్తాడన్నారు. వీరిద్దరూ ఒక్కటేనని ఈ విషయాన్ని ప్రజలు ఎప్పుడు మరిచిపోవద్దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని, అన్నీ పంటాలకు మంచి మద్దతు ధరను ప్రకటిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. రైతు రుణాలన్నీ మాఫీ చేస్తాం.. గిట్టుబాటు ధర ఇస్తామని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రకటించారు. ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపులో భాగంగా కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనూర్‌లో భారత్ జోడో గర్జన పేరుతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తెలంగాణ లో తాను చాలా మందితో మాట్లాడానని, మన కార్యకర్తలు ఎలా పనిచేస్తున్నారో చూస్తున్నానని తెలిపారు. రాహుల్ పాదయాత్ర మద్నూర్ మండలం మేనూరు వద్ద భారీ బహిరంగ సభతో ముగియనుంది. అనంతరం మహారాష్ట్రలోని దెగ్లూర్‌లో రాహుల్



పాదయాత్ర ప్రవేశిస్తుంది. అంతకుముందు మునుగోడులో మోడీ, కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. డబ్బు, మద్యం, అధికార దుర్వినియోగంతో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని..కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. మేధావులు, ఉద్యమకారులు కేసీఆర్‌కు ఎందుకు లొంగిపోయారని ప్రశ్నించారు. అమరుల త్యాగాలను మరిచిపోవొద్దని..అమరుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకుల మీద లేదా అని ప్రశ్నించారు. రైతులు కష్టపడి పండించిన పంటను కొనలేని ప్రభుత్వాలు ఉంటే ఎంత.. పోతే ఎంత అని రేవంత్ విమర్శించారు. పండించిన పంటను కొనని ప్రభుత్వాలకు రైతులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మోడీ పాలనలో దేశం ప్రమాదాల వైపు వెళ్తుందని..వీటిని చూడలేక రాహుల్ పాదయాత్రతో కదంతొక్కారని చెప్పారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడుందా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం మీద అవినీతి ఆరోపణలు చేస్తే పురుగుల పడిపోతారని మండిపడ్డారు.

రాష్ట్రంలో 16 రోజుల పాటు అలుపెరగకుండా పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డారని చెప్పారు. ఈ పాదయాత్రలో లక్షలాది మంది ప్రజలు తమ సమస్యలను రాహుల్ కు చెప్పుకున్నారన్నారు. రాహుల్ పాదయాత్రలో పాల్గొనడం తన అదృష్టమని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ చిన్నాభిన్నం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అన్నివర్గాలను టీఆర్ఎస్, బీజేపీ మోసం చేశాయన్నారు. దేశాన్ని అంతమొందించేందుకే మోదీ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేసేవారు పురుగులు పట్టిపోతారని మండిపడ్డారు. గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేసినవారిని చెప్పుతో కొట్టాలన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం అవినీతికి పాల్పడుతుందా అని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అయితే దేశంలో సమస్యలు తగ్గుతాయన్నారని వ్యాఖ్యానించారు.

# పార్టీ పేరు మార్పుపై బహిరంగ ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. పార్టీ పేరు మార్పునకు సంబంధించిన సమాచారాన్ని కొన్ని రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ కూడా రాశారు. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మారుస్తూ రాజ్యాంగంలో చేసిన సవరణలకు జనరల్ బాడీ సమావేశం ఆమోదం తెలిపింది. పార్టీ పేరు మార్పుపై టీఆర్ఎస్ బహిరంగ ప్రకటన జారీ చేసింది. పార్టీ పేరును 'భారత్ రాష్ట్ర సమితి'గా మారుస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. అధ్యక్షుడు కేసీఆర్ పేరిట జారీ అయిన ఈ ప్రకటనలో పార్టీ కొత్త పేరుపై ఎవరికైనా అభ్యంతరాలుంటే పంపాలని అందులో సూచించారు. అభ్యంతరాలను 30 రోజుల్లోపు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధలన ప్రకారం.. ఇప్పటికే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి పేరు మార్పు, ఇతరత్రా సవరణలు ఉంటే వాటిపై అభ్యంతరాలను స్వీకరించాల్సి ఉంటుంది. దీనికోసం స్థానిక పత్రికలతో పాటు ఆంగ్ల పత్రికల్లోనూ సదరు పార్టీ ప్రకటనలు ఇవ్వాలి. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్తున్నారు. ఆయన గుజరాత్ మోడల్‌కు పోటీగా తెలంగాణ మోడల్‌ను దేశం ముందు ఆవిష్కరిస్తున్నారు గుజరాత్ మోడల్ అంతా గోల్ మాల్ అంటున్నారు. తెలంగాణ మోడల్ అచ్చమైన అభివృద్ధి అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి 967 ప్రాంతాలు ఫ్లోరోసిస్ బాధిత ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ సమస్యను తీర్చడంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పూర్తి స్థాయిలో సఫలీకృతమైంది. ప్రస్తుతం తెలంగాణలో ఎలోరోసిస్ బాధిత ప్రాంతాలు సున్నా అని జల శక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమేని టీఆర్ఎస్ చెబుతోంది.

మానవ వికాసం, ప్రజాసంక్షేమం, సామరస్యం లక్ష్యంగా కేసీఆర్ ప్రజారంజక పాలనను అందిస్తున్నారు. ఆయన పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్నివర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. దేశ ప్రజలందరూ తెలంగాణ ప్రజా సంక్షేమ అభివృద్ధిని, కేసీఆర్ నమూనాను కోరుకుంటున్నారని టీఆర్ఎస్ వాదన. తెలంగాణ వ్యవసాయరంగ అభివృద్ధికి కేసీఆర్ ఏం చేశారో కళ్ల ముందు కనిపిస్తోందని టీఆర్ఎస్ చెబుతోంది. తెలంగాణ వ్యవసాయరంగంలో కేసీఆర్‌ది ఒక సువర్ణ అధ్యాయం. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో పాటుగా, గ్రామాల్లోనే పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. సాగునీటి రంగంలోనూ తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే అద్భుత ప్రగతిని సాధించింది. కేసీఆర్ అవలంబించిన ఈ వ్యవసాయ నమూనా తమకూ కావాలని దేశవ్యాప్తంగా రైతాంగం కోరుకుంటున్నదని ఇప్పటికే ప్రచారం చేస్తున్నారు. బీజేపీ దేశవ్యాప్తంగా రైతాంగం వెన్ను విరిచేలా, వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ల చేతిలో పెట్టేలా బీజేపీ నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేసి దేశవ్యాప్తంగా రైతాంగం నుంచి తీవ్ర నిరసనలు రావడంతో చివరికి వెనుకడుగు వేసిందని..గుర్తు చేస్తోంది. తమ మోడలే రైతుల్ని ఆకట్టుకుంటుందని చెబుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. విద్యుత్‌రంగాన్ని ప్రైవేటీకరించే కుట్రలో భాగంగా బీజేపీ ఉచిత విద్యుత్ నిలిపివేసి మోటర్లకు మీటర్లు పెట్టాలని రాష్ట్రాలకు హుకుం జారీ చేసింది. కేంద్రం తెలంగాణ ధాన్యాన్ని కొనేందుకు విముఖత చూపిందని దీన్ని దేశ ప్రజలు గుర్తిస్తారని అంటోంది. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలంటే అందుకు కేసీఆరే ప్రత్యామ్నాయం అని యావత్ దేశం బలంగా విశ్వసిస్తున్నది. అందుకు మునుగోడు నుంచే తొలి అడుగు దేశవ్యాప్తంగా పడిందని టీఆర్ఎస్ నమ్మకంగా ఉంది. ఇప్పటికే తెలంగాణ మోడల్‌లో తొలి హామీ దేశవ్యాప్తంగా అందరికీ ఉచిత విద్యుత్, రైతు బీమా అని కేసీఆర్ ప్రచారం కూడా చేస్తున్నారు. దీనిపై జాతీయ మీడియాలో చర్చ కూడా జరిగింది. అందుకే మునుగోడుతో .. తెలంగాణ మోడల్ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తుందని.. టీఆర్ఎస్ నమ్మకంగా ఉంది.

## 'మనపల్లె మస్తీ' యూట్యూబ్ సమర్పణలో
# ఫోక్ సాంగ్ చిత్రీకరణ

**సైదాపూర్ నవంబర్ 07 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలంలోని బొమ్మకల్, రాయికల్ గ్రామ శివారు ప్రాంతాలలో సోమవారం మన పల్లె మస్తీ యూట్యూబ్ ఛానల్ సమర్పణలో "పొద్దుగాల, పొద్దుగాల, పొద్దాటి కల్లుపాట చిత్రీకరణ జరిపినట్లు రిటైర్ సింగర్ అన్నపురం రమేష్ తెలిపారు.



బొమ్మకల్ ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరా, మాజీ సర్పంచ్ చిట్టి ప్రకాష్ రెడ్డి, కొబ్బరికాయలు కొట్టి, క్లాప్ కొట్టి కెమెరా ప్రారంభించగా పాట చిత్రీకరణ జరిపినట్లు రమేష్ తెలిపారు. కళ్ళు పాటను పైడాకుల రవికుమార్ రాసినారు. గాయకుడు శివ, సంగీతం భిక్షపతి అందించారు. ఛాయాగ్రహణం వేణు, కొరియోగ్రఫీ దర్శకుడు అరేపల్లి రాజు, నటులు అక్షయ, రవళి, రమేష్ కుమార్, శ్రీకాంత్, మహేందర్, అజయ్ అందరూ నూతన నటీ నటునకు అవకాశం కల్పించినట్లు, అన్నపురం రమేష్ తెలిపారు. పాటను త్వరలో 'మన పల్లె మస్తీ, యూట్యూబ్ ఛానల్ త్వరలో ప్రవేశ పెట్టనున్నట్లు రమేష్ తెలిపారు. గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు గౌడ సంఘం సభ్యులు రాయికల్, బొమ్మకల్ గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులందరికీ, మన పల్లె మస్తీ యూట్యూబ్ బృందం కృతజ్ఞతలు తెలియచేశారు.

## సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారిచే
## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మిఠాయి పంపకం

**జగిత్యాల రూరల్ నవంబరు 07 (ప్రజామంటలు):** కార్తీకమాసం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మిఠాయి పంపకం జరపాలని నిర్ణయించిన సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు, అనంతారం మరియు యుపిఎస్ మ్యాడంపల్లి



పాఠశాలలో ఐటిసి కంపెనీ వారి సహకారంతో ఆశీర్వాద్ గులాబ్ జామున్ ప్యాకెట్లు, చక్కెర, నూనె తదితర వస్తువులు అందించి నారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్త సహాయంతో పిల్లలకు గులాబ్ జామ్ తయారు చేసి అందించడం జరిగింది. ప్రతిరోజు పాఠశాలలో రాగిజావ పంపిణీ చేస్తున్నప్పటికీ పిల్లలందరినీ ఆనందంగా ఉత్సాహంగా బడికి పంపించాలనే సత్సంకల్పంతో సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయం అన్నారు. అడగగానే పేపర్ కప్పులు మరియు పేపర్ గ్లాసులు అందించిన గ్రామ వ్యాపారి మనోహర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నాం. గులాబ్ జామున్ అందించగానే పిల్లలు ఎంతో ఇష్టంగా ఆరగించారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు. అడగగానే కాదనకుండా మిఠాయిలు తయారు చేసిన అంగన్వాడి వర్కర్ సుప్రజ, పాఠశాల టీచర్ శైలజ మేడం కు ధన్యవాదాలు తెలిపారు.

## గోశాలలో కొనసాగుతున్న
# భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం

**జగిత్యాల రూరల్ నవంబర్ 07 (ప్రజామంటలు):** 48వ శ్రీ మద్భాగవత సప్తాహజ్ఞాన యజ్ఞం 4వ రోజుకు చేరింది. ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, పౌరానిక, వేద పండితులు నంబి వేణుగోపాళాచార్య కౌశిక చే గత శుక్రవారం నుండి అంగరంగ వైభవో పేతంగాసాగుతున్న సప్తాహ ప్రవచనాలు ఆలకించి తరించడానికి వివిధ గ్రామాలనుండి భక్తులు వచ్చి తరిస్తున్నారు. ఒకవైపు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, ఇంకో వైపు, గోపూజా, గోదానకార్యక్రమం, మరోవైపు, ఉసిరి వృక్షం పూజ, వత్తులు, దీపాలంకరణ, గానామృతం, మరోవైపు విరామ సమయంలో






వనభోజనాలు చేయడం, భక్తులు ఆనందంగా, ఉల్లాసంగా కనిపించారు. ఈనాటి కార్యక్రమంలోప్రముఖ వాస్తు, జ్యోతిశ్య పండితులు రమణాచార్యులు, గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, గోశాల అధ్యక్షులు రాజిరెడ్డి, కార్యదర్శి కమలాకర్ రావు, ఉపాధ్యక్షుడుమంచాల జగన్,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, జీడిగే పురుషోత్తం, వికాస తరంగిని జమున బృందం, సత్యసాయి సేవా సమితి సభ్యులు, ప్రముఖ గాయకులు రామ్మోహనరావు ప్రముఖులు, మాతలు, భక్తులు పాల్గొన్నారు.

# వికలాంగులకు 6 వేలు పింఛన్ ఇవ్వాలి

**జనగామ నవంబర్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) జనగామ జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం ఖాసీం ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.... పెన్షన్ జీవన హక్కు అని, మారుతున్న పరిస్థితులు అవసరాలకు అనుగుణంగా వికలాంగులకు ఇచ్చే 3016/- ఫించనును 6వేలు పెంచి అందజేయాలని, ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న 32 రకాల డిమాండ్లను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్న వికలాంగుల హక్కుల ఏర్పాటు చేయాల్సిందేనని అర్హులైన వికలాంగులకు వారి జీవన పురోగతికి లోన్లను మంజూరు చేసి తోడ్పాటు నందించాలని అన్నారు. వికలాంగుల ఆత్మబంధువు మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆనాడు వికలాంగులు అందరు ఉద్యమిస్తేనే పింఛన్లు పెరిగాయని గుర్తు చేశారు. పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకునే నేడు వికలాంగుల సమస్యల సాధన కోసం వికలాంగుల అందరూ ఐక్యంగా కొట్లాడాలని అన్నారు. వికలాంగుల హక్కుల కోసం మందకృష్ణ అన్న నాయకత్వంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్ అనుబంధ విభాగాల సహకారంతో నాడు చేసిన ఉద్యమ పోరాటాన్ని పూర్తిగా తీసుకొని ప్రతిజ్ఞ చేస్తూనే ఈనెల 26న జరిగే వికలాంగుల పోరాట దినోత్సవాన్ని దిగ్విజయం



విషయంలో కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ తీరు అన్యాయం చేస్తుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వికలాంగుల అభివృద్ధి, సాధికారత, సమస్యల పరిష్కారం కోసం ఉన్న వికలాంగుల మంత్రిత్వ శాఖను స్త్రీ శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి ద్రోహం చేశాడని మండిపడ్డారు. వికలాంగుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే వికలాంగ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి ఒక వికలాంగున్నే మంత్రిని చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగ కార్పొరేషన్ చేసుకుందామని హక్కుల కొట్లాటను ప్రభుత్వ మెడలు వంచేలా ఉధృతం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు బిర్రు నగేష్, వర్ధన్ వెంగళి నగేష్, గడ్డం సోమరాజు, కౌడగని మహేందర్, పత్తి సిద్దిరాములు, బిచ్చల వంశీ, కుంటి వెంకటయ్య, పల్లపు వెంకటేష్ ఎంఎస్పి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సందేన రవీందర్ మాదిగ బాస్కుల సుమన్, అనిల్, చంద్రకళ, సరోజిని, రజిత పాల్గొన్నారు.

# ధనం చుట్టూ తిరిగిన మునుగోడు ఉప ఎన్నిక


● (శ్రీ నర్సన్, ప్రజామంటలు చీఫ్ రిపోర్టర్ )

తెరాస విజయ డంకా మోగించిన మునుగోడు ఉపఎన్నిక మొదటి నుంచి ధనం చుట్టూ తిరిగింది. అసలు ఉపయోగమే ధనం కారణంగా వచ్చిందని విశ్లేషకులు అంచనా వేయడం జరిగింది. మునుగోడు ఎన్నికల ఓడిపోయిన బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉండి బిజెపి అధిష్టానం 18 వేల కోట్ల కాంట్రాక్టు ఇచ్చిన కారణంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నిక రావడానికి కారణమయ్యాడని తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులతోపాటు వారు ఇతర పార్టీల నాయకులు కూడా ఆరోపించడం జరిగింది. ఇది వచ్చిన ఉప ఎన్నిక కాదని తెచ్చిన ఉప ఎన్నికైన అని తెరాస రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ స్వయంగా ఒక సందర్భంలో చెప్పడం అందరికీ తెలిసిన విషయమే. ఇదే విషయాన్ని గట్టిగా ప్రచారం చేస్తూ నల్గొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డికి 18 వేల కోట్లు ఇవ్వకుండా నియోజకవర్గానికి కేటాయిస్తే తాము పోటీ నుంచి తప్పుకుంటామని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది.

ఈ రకంగా మునుగోడు ఉప ఎన్నిక తల నుంచి ధనం చుట్టే తిరిగింది ఎన్నికకు ధనమే ఇంధనంగా మారి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పదివేల ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని ఓపెన్ ఓడించడం జరిగింది. ఈ ప్రాంతంలో దాదాపు 350 కోట్ల మేరకు మధ్యమ అమ్మకాలు జరగాయంటే ఇక్కడ ధనం ఏరులై పారిందని మద్యం ఏరులై పారిందని వేరే చెప్పనక్కర్లేదు. ధనం అంటే ఓటర్లకు ప్రలోభ పెట్టి ఇవ్వడమే కాకుండా ఇక్కడ ప్రచారం కోసం చేసిన పార్టీల లెక్కలు కూడా ధనం ఖర్చుకిందుకే వస్తాయని చెప్పవచ్చు. ఉప ఎన్నిక ప్రకటించక ముందే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరుతాడని గట్టిగా నమ్మిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికకు నెల రోజుల ముందు నుంచే ఎట్టి పరిస్థితుల్లోనూ తెరాస గెలవాలని గట్టి వ్యూహం రచించడం జరిగింది. పక్కా ప్రణాళిక ప్రకారం మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులను తెలంగాణ రాష్ట్రం మొత్తం నుంచి తెప్పించి మునుగోడు నియోజకవర్గంలో దాదాపు నెల రోజులు షాంపూ వేయించి విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఇందుకు ఎంత ధనం డబ్బు ఖర్చు ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలాగే మంత్రి హరీష్ రావు కేటీఆర్ రోడ్ షో లు. స్వయంగా ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు ఎంత ప్రజాధనం కర్చవడానికి కారణమైందో కూడా వేరే చెప్పనవసరం లేదు. మునుగోడు ఉప ఎన్నికకుగాను తెరాస అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బి ఫాం తో పాటు 50 లక్షల చెక్కు ఇచ్చిన తెరాస ముఖ్యమంత్రి డబ్బుతోనే ఎన్నికను ప్రారంభించినట్టుగా విశ్లేషకులు అభిప్రాయం. అలాగే ఈ ఎన్నికలు తన ప్రవాహాన్ని నిరూపిస్తూ 8 కోట్ల రూపాయల నగదు మరియు బంగారం ఇక్కడ పట్టుబడడం జరిగిందని ఎన్నికల అధికారులు పోలీసుల ద్వారా తెలిసింది. ఒక తెరాస ఏ కాదు ప్రధానంగా పోటీపడ్డ బిజెపి కూడా ధనాన్ని విపరీతంగా ఖర్చుపెట్టినట్టు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నిక సందర్భంగా లీక్ అయిన ఎన్నో వీడియోలు అలాగే నాయకుల అభిప్రాయాలు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తలు ఇక్కడి ధన ప్రవాహానికి సాక్షి భూతంగా చరిత్రలో నిలిచిపోనున్నాయి. ఇంత ఖర్చు పెట్టి ఎన్నికలను అపహాస్యం చేసినందుకు ఎంతో గొప్పగా చెప్పుకునే మన ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్ట పాలు చేసినందుకు ఎవరిని తప్పు పట్టాలో అర్థం కాని పరిస్థితి. ప్రధాన అభ్యర్థులు ఇద్దరు పోటాపోటీగా గెలుపు కోసం ప్రయత్నించి అన్ని రకాల గా ధనం వెచ్చించి ఓటర్లకు డబ్బు ఇవ్వడం కర్తలకు ప్రచారకర్తలకు ప్రచారానికి డబ్బు వెచ్చించడం రోజుల తరబడి సమావేశాలు నిర్వహించడం ఎంతో డబ్బు ఖర్చు కావడానికి కారణమైంది. అందువల్ల ఈ మునుగోడు ఉప ఎన్నిక ధనం చుట్టూ మాత్రమే తిరిగిందని ధనం కారణంగానే గెలుపు ఓటములు నిర్ణయించబడ్డాయని చెప్పవచ్చు. బాగా ఎన్నిక జరిగిన మునుగోడు నియోజకవర్గంలో మండలాలు ఉండగా రెండు మున్సిపల్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 25 వేల మంది పరిసరాల చుట్టూ నివసిస్తూ ఇక్కడి ఓటర్లుగా ఉన్నారు మరి వీరందరికీ కూడా ఎంతో కొంత డబ్బు అని ఉందని వార్తల ద్వారా తెలుస్తున్నది. మునుగోడు ఉప ఎన్నికల్లో వెచ్చించిన డబ్బు ధనం చూసి చూసి ప్రజాస్వామ్యవాదులు ఇస్తూపోయే పరిస్థితి. రానున్న కాలంలో ఎన్నికల్లో గెలవాలన్నా ప్రీతంగా ధనం కావాలన్నది మునుగోడు ఉప ఎన్నిక నిరూపిస్తున్నది. ఒక ధనం ఖర్చు చేయడమే కాకుండా ప్రధానంగా పోటీపడ్డ పార్టీలు ముఖ్యమంత్రి మంత్రులు ఇక్కడి నియోజకవర్గ అభివృద్ధికి హామీలు నియోజకవర్గంలోని పట్టణాలను దత్తత తీసుకుంటామని హామీలు ఇవ్వడం అలాగే చండూరును రెవెన్యూ కేంద్రంగా చేస్తామని హామీ ఇవ్వడం అధికార పార్టీ ఇచ్చిన ఎన్నో హామీలు మా దగ్గర కూడా ఎన్నిక జరిగితే బాగుండు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే బాగుండు ప్రజలు అభిప్రాయపడే స్థాయికి వచ్చింది. రాజీనామాలు చేయండి ఉపఎన్నిక వస్తే మా నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలకు మేలు జరుగుతుందని నియోజకవర్గాల్లో కొన్ని డిమాండ్లు వస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. ఏది ఏమైనా ఇలాంటి పరిస్థితి మరో ఎన్నికలు రాకుండా చూసుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం అన్ని పార్టీలకు కనీస బాధ్యత. ఇకపోతే మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన ఉప్పుతో తెలంగాణ రాష్ట్ర సమితి దాని అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక దేశస్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టి అవకాశం ఏర్పడింది. మునుగోడు లో గెలిస్తే జాతీయస్థాయిలో భారతీయ రాష్ట్ర సమితికి పునాదిరాయి పడినట్టేనని కెసిఆర్ స్వయంగా ఎన్నికల సభలో ప్రకటించడం ఇందుకు ఉదాహరణ. అందువల్ల కెసిఆర్ త్వరలో జరగనున్న గుజరాత్ హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలపై దృష్టి సారిస్తారని అవసరమైతే స్వయంగా పోటీ చేయడము లేదా అక్కడ ప్రతిపక్ష పార్టీలకు తమకు సహకరించే పార్టీలకు సహకరించడం కేసీఆర్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. మరి కెసిఆర్ త్వరలోనే ఢిల్లీ వెళ్తారని అంటున్నారు కాబట్టి ఆయన ఢిల్లీ వెళితే అక్కడ భారతీయ రాష్ట్ర సమితి యొక్క మళ్లీ అడుగు పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# బిజెపి ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం

**గుంతకల్లు నవంబర్ 07 (ప్రజామంటలు):** గుంతకల్ పట్టణం లో మోదీనాబాద్ మరియు బెంచ్ కొట్టాల నందు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర ని బిజెపి తరఫున ఓటు వేయవలసిందిగా మరియు ఎమ్మెల్సీ యొక్క ప్రాధాన్యత గురించి వారికి తెలియజేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంఎల్సి అభ్యర్థిని ఓటు వెయ్యమని అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమములో బిజెపి మహిళామోర్చ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, బిజెపి జిల్లా బిల్డింగ్ సెల్ కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి పాల్గొన్నారు.





భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో జుక్కల్ నియోజకవర్గంలోని మేనూర్ గ్రామంలో కలిసి అడుగులో అడుగు వేస్తున్న యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బానుక శివరాజ్ యాదవ్.

# వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుల సమావేశం

**స్టేషన్ ఘనపూర్ నవంబర్ 07 (ప్రజామంటలు):** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ స్టేషన్ ఘనపూర్ కో ఆర్డినేటర్ సంగాల యిర్మీయా ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో



మండల పార్టీ అధ్యక్షుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యిర్మియా మాట్లాడుతూ వచ్చే నెల షర్మిలక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వస్తున్నారని, పాదయాత్ర ను విజయవంతం చేయాలని కోరారు. ఆయా మండల అధ్యక్షులు గ్రామ కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు పొదల రత్నాకర్ , చిల్పూర్ మండల అధ్యక్షులు జంగం రవి ని నియమించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు మేడ ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నోముల జై పాల్ రెడ్డి, జఫర్ ఘడ్ మండల అధ్యక్షులు రడపాక భాస్కర్, ధర్మసాగర్ మండల అధ్యక్షులు టేకుమాట్ల విష్ణు, ఇప్పగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బొంకూరి బాబు, ఇరుగు విష్వస్, బండ రవి కిశోర్, మేకల రాజేందర్, దార మోహన్, దార అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 48 దరఖాస్తులు,
# వెంటనే పరిష్కరించాలన్న కలెక్టర్

**జనగామ నవంబర్ 07 (ప్రజామంటలు):** సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.



శివలింగయ్య నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో (48) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ క్రిష్ణ వేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాంరెడ్డి, డిఎంహెచ్ఓ డా.మహేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, బంజారా భవన్ నిర్మాణానికి
## స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతిపత్రం

**జనగామ నవంబర్ 7 (ప్రజామంటలు):** గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ప్రజావాణిలో



జనగామ కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య కు ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. గతంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి కూడ వినతి పత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. స్థలం కోసం కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎల్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజ్మీర స్వామి నాయక్, కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు లకావత్ నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి రూ. 5 వేలుఅందజేత

**జనగామ నవంబర్ 07 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో 17వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతి కుటుంబం చీకట్ల ఉపేంద్ర మరణించారు.నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి తెలుగుదేశం పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి రామిని హరీష్ 5వేల రూపాయలు జనగామ పట్టణ



అధ్యక్షుడు కొత్తపెల్లి సమ్మయ్య ద్వారా దహన సంస్కరణ ల కొరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చీకట్ల నవీన్ గౌడ్, వార్డు అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఏదునూరి బాలరాజ్, వుల్లెంగుల ప్రభాకర్, సుద్దాల సురేష్, వుల్లెంగుల అన్వేష్, కుమార్, ఆమనగంటి శ్రీకాంత్, అయితే రాజు, శేఖర్ పాల్గొన్నారు.

### తపస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్

## సభ్యునిగా రొట్టె శ్రీనివాస్



**ధర్మపురి నవంబర్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాయపట్నం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రొట్టె శ్రీనివాస్ ను నఠియమించారు. ఈ నియామకానికి సహకరించిన తపస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ధర్మపురి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాశెట్టి శ్రీనివాస్, దావన్ పెల్లి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బండి మహేష్, జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేష్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

### ఇంటి యజమాని హాస్పిటల్లో ఉండగా

## 'ఇల్లు దోచుకెళ్లిన దొంగలు'

**ఇబ్రహీంపట్నం నవంబర్ 07 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన నిమ్మకాయల వెంకటేశ్వర్లు, 40 సం. నెల్లూరు జిల్లా నుండి



బతుకుదెరువు కోసం గత 20 సంవత్సరాల క్రితం ఇబ్రహీంపట్నం వచ్చి మేస్త్రి పని చేసుకుని జీవిస్తున్నారు. ఆరోగ్యం బాగాలేక 02-11- 2022 రోజున తన భర్త అయినా నిమ్మకాయల వెంకటేశ్వర్లు ఆరోగ్యం బాగోలేనందున నిజామాబాద్ హాస్పిటల్ కి వెళ్ళినారు. వారు హాస్పిటల్ లో ఉండగా , తేదీ 7 -11 -2022 రోజుఉదయం 5 గంటల సమయానికి ఇంటి ప్రక్కవారు ఫోన్ చేసి ఇల్లు తాళం తీసి బీరువా తాళాలు తెరిచి ఉన్నవి అని తెలుపగా, వారు వచ్చి చూడగా బీరువాలో గల 20 గ్రాముల నెక్లెస్, 10 గ్రాముల బంగారు చైన్, 5 గ్రాముల బుట్టలు, 8 తులాల వెండి పట్టగొలుసులు, ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకు వెళ్ళినారని నిమ్మకాయల పద్మ తెలుపగా కేసు నమోదు చేసి, అట్టి సంఘటన స్థలానికి మెటపల్లి సిఐ మరియు క్లూస్ టీం సందర్శించి దర్యాప్తు ప్రారంభించినారు.

## ఆత్మగౌరవ పోరాటంలో బిజెపి పతనం

### ఉప ఎన్నికల ఫలితమే నిదర్శనం

**జనగామ నవంబర్ 07 (ప్రజామంటలు):** మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల తెరాస మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.



సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుజరాత్ గులాంలకు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం జరిగిన పోరాటంలో తెలంగాణ ప్రజలు ఘన విజయం సాధించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ వెంటనే ఉన్నారని మరోసారి రుజువైందన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తున్న గులాంలు వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్నో కుట్రలు చేసిన విఫలమయ్యారన్నారు. తెలంగాణలో బిజెపి ఉనికి లేకుండా పోయిందని అన్నారు. ఉప ఎన్నికల్లో మునుగోడు ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆశీర్వదిస్తూ టిఆర్ఎస్ పార్టీని స్వాగతం పలికాలని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం వేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపి మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు. దేశం రాజకీయాలలో బిఆర్ఎస్ ఖచ్చితంగా ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. దేశానికి తెలంగాణ దిక్సూచిగా నిలుస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు స్థానం లేదని, తెలంగాణలో కేవలం టిఆర్ఎస్ పార్టీకే ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. గత కొద్ది రోజుల నుండి ప్రతిపక్షాలు పని పట్టుకొని విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని ఆయన అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఇన్చార్జి మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వంలో గ్రామ గ్రామాన పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమిష్టి కృషితో అందరితో మమేకమై పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## అభాగ్యులు, నిరాశ్రయులకు, అనాధలకు

### 'స్కై ఫౌండేషన్' చే దుస్తుల పంపిణి

**సికింద్రాబాద్ నవంబర్ 07 (ప్రజామంటలు):** హైదరాబాద్ సిటీలోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై దుర్భర జీవితం గడుపుతున్న అనాధలు, అభాగ్యులకు స్కై ఫౌండేషన్ నిర్వాహకులు దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ



చేశారు. ప్రభుత్వం స్పందించి తగిన విధి, విధానాలను రూపొందించి, అనాధలకు కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు వారికి శాశ్వత ఆవాసం కల్పించడంతో పాటు ఉపాధిని చూపెట్టాలని ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలంలో టిఆర్ఎస్ వర్గ పోరు

- అభివృద్ధిపై దృష్టి సారించని నాయకులు.
- అయోమయములో పార్టీ శ్రేణులు

**చిగురుమామిడి నవంబర్ 07 (ప్రజామంటలు):** మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నాయకులతో పాటు కొత్తగా పార్టీలో చేరిన వారితో పార్టీ బలంగా వుంది. మండలములో పార్టీలో చేరిన వారితో కలిపి ప్రస్తుతం 11 మంది సర్పంచులు, 7గురు ఎంపీటీసీ సభ్యులున్నారు. సిపిఐ కి కంచుకోటగా వున్న మండలంలో మొదటి సారీ ఎంపీపీ స్థానాన్ని, రెండవ సారీ జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకుంది. అంతేగాక సింగిల్ విండో ఛైర్మెన్ తో పాటు మెజార్టీ డైరెక్టర్లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో పాటు గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తల్లో పార్టీ పటిష్టంగానే వుంది. కానీ పార్టీలో జడ్పీటీసీ, ఎంపీపీల మధ్య విభేదాలతో వర్గ పోరు కొనసాగుతోంది. జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ పార్టీలో సీనియర్ నాయకులతో ఒక వర్గం, ఎంపీపీ భర్త కొత్త శ్రీనివాస్ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారితో వేరొక వర్గంగా ఏర్పడినారు. పార్టీలో తనదే ఆధిపత్యం కొనసాగాలని ఒక నాయకుడు ఆరాటపడుతుండగా, పార్టీకి కష్ట పడ్డ సీనియర్ నాయకులను పక్కకు పెడుతున్నారని ఇంకో నాయకుడు ఆవేదన వెలివుచ్చుతున్నాడు. గత కొంత కాలంగా మందములో జరిగిన పార్టీ కార్యక్రమాలు, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ ఉత్సవాల నుండి మొన్న జరిగిన మునిగోడు సంబరాల వరకు ఎవ్వరి ప్రోగ్రామ్ వారే సపరేటుగా నిర్వహించడంతో గ్రూప్ రాజకీయాలు తేట తెల్లమవుతున్నాయి.

ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఎటువైపు వెళ్లాలో అయోమయానికి గురవుతున్నారు. పార్టీలో అన్ని వర్గాల నాయకులను సమన్వయము చేయాల్సిన మండల పార్టీ అధ్యక్షుడు కూడా ఏక పక్షముగా వ్యవహరించడం పార్టీలో ఇంకా గ్రూపు రాజకీయాలకు తెర తీసినట్లైయితుంది. మండలములో ప్రజావసరాల కోసం వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు మరియు కేటాయించే నిధులు గ్రామ శాఖల ద్వారా, మండల నాయకుల సమన్వయము ద్వారా కేటాయి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని పలువురు కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. మండల పార్టీ వ్యక్తి గత అవసరాలకు శాసన సభ్యులను కలువడం మాట అటుంచితే, పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఎవరికి వారే గ్రూపులుగా పోవడంతో ఎమ్మెల్యే దగ్గర ఎవ్వరు ఏం చెబుతున్నారో తెలియని పరిస్థితి. ఇది ఇలాఉండగా పలు సమస్యలను పరిష్కారం చేస్తూ మండలాన్ని అభివృద్ధి దిశగా అడుగులేయించాల్సిన ప్రజా ప్రతినిధులు తమ ఉత్సాహమంతా గ్రూపులను పెంచి పోషించడంలో చూపిస్తున్నారని మండల ప్రజలు

జెడ్పీటిసి వర్గం





ఎంపీపీ వర్గం

వాపోతున్నారు. అభివృద్ధిలో అవసరమైతే ప్రతి పక్షాల సహకారాన్ని తీసుకొని ముందుకు పోవాల్సింది పోయి అధికార పక్ష నాయకులే కుమ్ములాడుకోవడం విచిత్రంగా ఉందంటున్నారు. వీరి వర్గ పోరు తీరుతో పలు విషయాల్లో అటు ప్రజలే కాక అధికారులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఇరు వర్గాల వారిని సమన్వయపరిచి గ్రూపు తగాదాలు లేకుండా ఒక్క తాటిపై ఉండేలా అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

# టీడీ వ్యాక్సినేషన్ క్యాంపెయిన్

**ఇబ్రహీంపట్నం నవంబర్ 07 (ప్రజామంటలు):** టిడి వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ ను మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి జాజాల భీమేశ్వరి జగన్ రావు మరియు సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, టీఎస్ మోడల్ స్కూల్, ఇబ్రహీంపట్నంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో హెల్త్ జరుగుతుందని, అలాగే 10 మరియు 16 సంవత్సరాల వయసు గల పాఠశాలకు వెళ్లని పిల్లలకు వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందని అన్నారు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. టిడి వ్యాక్సినేషన్ గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాక్సినేషన్ రోజున



ఎడ్యుకేటర్ వెంకటేశం మాట్లాడుతూ.... టేటనస్ డిఫ్తీరియా (దనుర్వాతం మరియు కంటసర్పి) వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని అన్ని గ్రామాలలో నిర్ణయించిన తేదీ ప్రకారం ప్రణాళిక బద్ధంగా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 5 తరగతి (10 సం.ల) మరియు 10వ తరగతి (16 సం.ల) విద్యార్థిని విద్యార్థులకు వారి పాఠశాలలోనే టీడీ వ్యాక్సినేషన్ చేయడం పాఠశాలలో పిల్లల హాజరు 100% ఉండేటట్లుగా చూడాలని అన్నారు. అందుకు సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సహకారం మా సిబ్బందికి (ఎయన్ఎం, ఆశాలకు) యంతైనా అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్ , ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్, ఎంపీడీవో కే ప్రభు, చిన్నారెడ్డి, ఎంపీటీసీ టి రాములు, ప్రిన్సిపాల్ నవీన్, జగన్ రావు, నేమూరి సత్యనారాయణ, ఏఎన్ఎంలు శారద, భవాని, ఆశాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## "యూజీసీ నెట్" లో అత్యధిక మార్కులు సాధించిన 'ఎర్ర నమ్రత'

**హుజూరాబాద్ నవంబర్ 07 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ(గ్రాండ్స్) కమిషన్.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష ఇంగ్లీష్ లిటరేచర్ విభాగంలో హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామానికి చెందిన యువతి ఎర్ర నమ్రత అత్యధిక మార్కులతో ఉత్తీర్ణురాలై అర్హత సాధించింది. తద్వారా దేశంలో ఏ విశ్వవిద్యాలయంలో నైనా ఇంగ్లీషులో "అసిస్టెంట్ ప్రొఫెసర్" ఉద్యోగానికి అర్హత సాధించింది. ఆంగ్ల విభాగంలో 42,598 మంది అభ్యర్థులు దేశవ్యాప్తంగా 13-10-2022 న రాసిన ఈ రాత పరీక్షలో నమ్రత 97.26% పర్సెంటైల్ తో ఉత్తీర్ణత సాధించింది. బాల్యం నుండే ఇంగ్లీష్ లిటరేచర్ అధ్యయనం పై ఆసక్తి ఉన్న నమ్రత తన బిఏ ఇంగ్లీష్ లిటరేచర్ ను ఢిల్లీలోని ప్రఖ్యాత లేడీ శ్రీరామ్ కాలేజీ ఫర్ విమెన్ లో 2020లో, అలాగే పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎం.ఎ. ఇంగ్లీష్) ప్రఖ్యాత ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో 2022లో పూర్తి చేశారు. వెంటనే యుజిసి నెట్ రాసి అర్హత సాధించి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ పోస్ట్ ఎంపికకు సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా ఇటీవల తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో ప్రాథమిక కీ ప్రకారం 64 మార్కులతో అర్హత సాధించారు. గ్రాడ్యుయేషన్ చదువుతున్నప్పుడే ఢిల్లీలోని ఒక ప్రచురణ సంస్థలో చిల్డ్రన్స్ లిటరేచర్ అనువాదకురాలిగా పనిచేశారు. ఢిల్లీ లోని లేడీ శ్రీరామ్ కాలేజ్ జర్నల్లో ఆంగ్ల విభాగం ఎడిటర్ గా పనిచేశారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్, గ్రీన్ రెవల్యూషన్ సంస్థాపనలో జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని సాధించారు. ఢిల్లీలోని "రూం టు రీడ్" ఆర్గనైజేషన్లో ప్రమోటరుగా పనిచేశారు. "కథా పబ్లికేషన్స్" న్యూఢిల్లీ ప్రచురణ సంస్థలో రచయిత్రిగా పనిచేస్తున్నారు. "ఇతిసారాస్" వెబ్సైట్లో వ్యాసాలు రాస్తున్నారు. ఆంగ్ల సాహిత్య అంతర్జాతీయ సదస్సుల్లో 8 పరిశోధక పత్రాలు సమర్పించారు. తన పరిశోధన పత్రాలు ఐఎస్బిఎన్ ఐ ఎస్ ఎస్ ఎన్ ప్రచురణ పొందాయి. సివిల్ సర్వీసెస్ సాధించాలని ఆసక్తితో ఉన్న నమ్రత ప్రస్తుతం ఢిల్లీలో ఐఏఎస్ కోచింగ్ లో ఉన్నారు. తన ప్రగతి పట్ల మరింత ఆశావహంగా ఉన్న నమ్రత తనను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులు ప్రముఖ ఆంగ్ల ప్రొఫెసర్ మరియు పత్రిక కాలమిస్ట్ డాక్టర్ ఎర్ర రాం భాస్కర్ రాజు మరియు గణిత ఉపాధ్యాయురాలు సరికొండ శ్రీలక్ష్మి మరియు తన గురువులకు, తన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ విజయం పట్ల నమ్రతను పలువురు అభినందించారు.



## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**హుజురాబాద్ నవంబర్ 07 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ వ్రత కార్యక్రమం ఆలయ పూజారి తిరుమలయ్య అయ్యాగారి ఆధ్వర్యంలో నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ దంతులతో పాటుగా ప్రదీప్, విశ్ను శర్మ, లలిత్ శర్మ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### భారత్ జోడో యాత్రలో

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి నవంబర్ 07 (ప్రజామంటలు):** కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్ర



'భారత్ జోడో యాత్ర' లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. జుక్కల్ నుండి మహారాష్ట్ర వరకు నడుస్తున్న సందర్భంలో రాహుల్ గాంధీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో 10 నిమిషాలు ప్రత్యేకంగా మాట్లాడుతూ.... తెలంగాణలో ఏమి నడుస్తుందని అని అడగగా లక్ష్మణ్ కుమార్ ప్రస్తుత తెలంగాణలో పరిస్థితులను వివరిస్తూ దళిత బంధు స్కీమ్ తో జరుగుతున్న అన్యాయాలను, దళితులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమి మరియు ఇండ్ల గురించి రాహుల్ గాంధీకి వివరించారు.

## కొత్త పార్లమెంట్‌కు అంబేడ్కర్ పేరు పెట్టాలి

### జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**జగిత్యాల నవంబర్ 07 (ప్రజామంటలు):** దేశానికి దశా దిశేర్థం చూపిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కరుదని కొత్త పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ కోరారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించిన అనంతరం స్థానిక తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేట



భాస్కర్, గంగారాం లు మాట్లాడుతూ ఈ దేశంలో జీవిస్తున్న ప్రతి పౌరిడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని పెంపోందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ తన జీవితకాలం అనేక త్యాగాలతో కూడిన పోరాటాలు చేశారని అలాంటి మహానీయుడికి కృతజ్ఞతగా నూతన పార్లమెంట్ భవనానికి తన పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ పాలన ప్రభుత్వరంగ సంస్థలన్ని ప్రయివేటు వ్యక్తులకు ధారదత్తం చేస్తు రాజ్యాంగాన్ని ముట్టుకోకుండానే సములంగా నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని దానికి నిరసనగా ఈనెల 28,29న ఛలో డిల్లీ జంతర్ మంతర్ లో మహాధర్నా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టివైఎస్, టిపిఎస్ జెఎసి జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, బొనగిరి మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్, అట్రాసిటీ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, జిల్లా నాయకులు గజ్జెల రాజు, మంతెని లక్ష్మణ్, ఎస్. రాజయ్య, నక్క శేఖర్, సంగెపు ముత్తు, ఎ. మోహన్, దూడ భూమయ్య, బి దీపక్, జె రాజయ్య, నాగరాజు, ప్రకాష్, కిషన్, స్వామి, అంజీ, చందు, సతీష్, శేఖర్ లతో పాటు దాదాపు వంద మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ సిటీలోని నార్త్ జోన్ పరిధిలోని సర్కిల్ నెం. 30 శానిటేషన్ డీఈ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షల వెల్లువ

### మునుగోడు నుంచి తరలివచ్చిన మున్నూరుకాపులు

**హైదారాబాద్ నవంబర్ 07 (ప్రజామంటలు):** ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో టీఆర్ఎస్ విజయానికి విశేష కృషి చేసిన మున్నూరుకాపులు, ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించడం పట్ల హర్షాతిరేకలు వ్యక్తం చేస్తూ మునుగోడు నియోజకవర్గానికి చెందిన మున్నూరుకాపులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసానికి తరలివచ్చారు. శుభాకాంక్షలు



వెల్లువెత్తాయి. మునుగోడు ఎన్నిక సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సర్దార్ పుట్టం పురుషోత్తంల నాయకత్వాన మున్నూరుకాపులు టీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం విశేష కృషి చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయ కేతనం ఎగురేయడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ రవిచంద్ర నివాసానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు శాలువలతో సత్కారాలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ వద్దిరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్నూరుకాపు ప్రముఖులు సర్దార్ పుట్టం పురుషోత్తం, ఆకుల రజిత్, బండి సంజీవ్, విష్ణు జగతి, వాసుదేవుల వెంకటనర్సయ్య, రామస్వామి వెంకటేశ్వర్లు, జెన్నాయికోడే జగన్మోహన్, పుస్తే శ్రీకాంత్, కోట్ల వినోద్, బాశెట్టి నర్సింహారావు, పాదం అనిల్ కుమార్, కంచర్ల భిక్షమయ్య, కసిరెడ్డి శ్రీనివాస్, మెరుగు మురళి, న్యాయవాదులు గుండ్లపల్లి శేషగిరిరావు, సకినాల రవికుమార్, యువ నాయకులు యాద క్రాంతి, అనిల్ పటేల్, నిరంజన్ తదితరులు ఉన్నారు.



## 15న హనుమాన్

# టీజర్ విడుదల

'అ!', 'కల్కి', 'జాంబిరెడ్డి' వంటి వినూత్న సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు ఏర్పరుచుకున్నాడు ప్రశాంత్ వర్మ. ప్రయోగాత్మక సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరు సంపాదించు కున్నాడు. ప్రస్తుతం ఈయన సూపర్ హీరో ఫాంటసీ నేపథ్యంలో 'హనుమాన్' అనే పాన్ ఇండియా సినిమాను రూపొందిస్తున్నాడు. తేజా సజ్జా హీరోగా నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరపుకుంటుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ ప్రేక్షకులలో భారీ అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా చిత్రబృందం ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ సినిమా టీజర్ డేట్‌ను దర్శకుడు ప్రశాంత్ వర్మ తాజాగా ప్రకటించాడు. హనుమాన్ టీజర్‌ను నవంబర్ 15న రిలీజ్ చేయనున్నట్లు ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశాడు. ఈ పోస్టర్‌లో తేజ సజ్జా శంఖం పూరిస్తున్నట్లు ఉన్నాడు. అయితే ఈ సినిమా టీజర్‌ను ముందుగా దసరా కానుకగా రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ అదే రోజున ఆదిపురుష్ టీజర్ రావడంతో పోస్ట్ పోన్ చేశారు. సూపర్ హీరో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తేజ సజ్జాకు జోడీగా అమృత అయ్యర్ నటిస్తుంది. వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్ర పోషిస్తుంది. డాక్టర్ ఫేం వినయ్‌రాయ్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రథమార్థంలో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.


## ఆసక్తిని రేకెత్తిస్తున్న

# హిట్-2 పోస్టర్

యంగ్ హీరో అడివిశేష్ బ్యాక్ టు బ్యాక్ హిట్లతో టాలీవుడ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది 'మేజర్'తో జాతీయ స్థాయిలో గుర్తింపు



తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అదే జోష్‌తో 'హిట్-2' చిత్రాన్ని చేస్తున్నాడు. 2020లో వచ్చిన బ్లాక్‌బస్టర్ మూవీ హిట్‌కు ఈ చిత్రం సీక్వెల్‌గా తెరకెక్కుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం డిసెంబర్ 2న రిలీజ్ కానుంది. ఇప్పటికే చిత్రబృందం రిలీజ్ చేసిన పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని క్రియేట్ చేయగా.. ఇటీవలే రిలీజైన టీజర్ ఆసక్తిని రెట్టింపు చేసింది. ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా అనే ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే తాజాగా చిత్రబృందం మరో అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ చిత్రంలోని 'ఉరికే ఉరికే' అంటూ సాగే మెలోడీ వీడియో సాంగ్‌ను నవంబర్ 10న రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా వెల్లడించింది. ఎమ్.ఎమ్ శ్రీలేఖ ఈ చిత్రానికి సంగీతం అందించింది. సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం హిట్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కించింది. ఈ చిత్రంలో అడివిశేష్‌కు జోడీగా మీనాక్షి చౌదరీ నటిస్తుంది. కోమలి ప్రసాద్, రావు రమేష్ కీలకపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్‌పై హీరో నాని, ప్రశాంత్ తిపిరనేని నిర్మిస్తున్నారు.



# జై భోలో భారత్ జోడో

- నినాదంతో భారీగా తరలివెళ్ళిన మండల కాంగ్రెస్ శ్రేణులు

**చిగురుమామిడి నవంబర్ 07 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం నుండి అన్ని గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలో జరుగనున్న భారత్ జోడో గర్జన సభకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి నియోజకవర్గం మద్నూర్ మండలం మేనూర్ గ్రామ సరిహద్దులో మహారాష్ట్రలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా రాహుల్ గాంధీ చైతన్యయాత్రకు ఘనమైన వీడ్కోలు జోడో గర్జన సభలో పాల్గొనడానికి తరలివెళ్ళామని వారు తెలిపారు. తరలివెళ్ళిన వారిలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయిని నరేష్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు యం.డి శాబొద్దీన్,, నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, పీచుపల్లి, సుందరగిరి, ముదిమాణిక్యం



ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్ళిన సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత లు మాట్లాడుతూ భావి భారత నిర్మాణం కోసం విరామమెరగకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారిలో ప్రారంభమై కాశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్ర సాగనుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతూ జుక్కల్ సీతారాంపూర్ గ్రామశాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నరాల రాజయ్య, పీచు మల్లారెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, కుత్బుద్దీన్, తేలు వెంకన్న నాయకులు కల్వల చంద్రారెడ్డి, శ్యామ మల్లారెడ్డి, ఐరెడ్డి రాజిరెడ్డి, జుట్టు స్వామి, మంద ఎల్లయ్య, పొన్నం సంపత్, బొమ్మగాని పర్శరాములు, వంతడ్పుల బిక్షపతి, ఎనగందుల ప్రశాంత్, ఠాకూర్ నరేందర్ సింగ్, బోయిని వేణు, రాణాప్రతాప్, వడియాల సంపత్ రెడ్డి, చెంచల ప్రభాకర్, దుడ్డెల వెంకన్న, బురికిజాల రాజయ్య, అందె పర్శరాములు, అందె బాబు, తాడెం శ్రీనివాస్, జెల్ల సదానందం తదితరులున్నారు.

## విమర్శల నేపథ్యంలో

# ఆదిపురుష్ మెరుగులు

### విడుదలను జూన్ 23కు మార్చినట్లు ఓం రౌత్ ప్రకటన

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ఆదిపురుష్' భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కింది. దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. గత కొన్ని నెలల క్రితం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని 2023 సంక్రాంతికి విడుదల చేయాలని మూవీ టీం భావించింది. దాని కోసం కొన్ని రోజుల క్రితం చిత్ర టీజర్‌ని కూడా విడుదల చేసింది. అయితే.. ఆ టీజర్‌ని చూసిన చాలామంది డిస్సపాయింట్ అయ్యారు. గ్రాఫిక్స్ దగ్గర నుంచి ప్రభాస్ లుక్ దగ్గర నుంచి సైఫ్ లుక్ వరకు చాలా విషయాల్లో విమర్శలు చేశారు. దీంతో చిత్ర విడుదలపై మూవీ టీం పునరాలోచనలో పడింది. అందుకే ఇటీవలే పోస్ట్ పోన్ చేసినట్లు ప్రకటించింది. తాజాగా ఈ మూవీ ఎప్పుడు థియేటర్స్‌లోకి రానుందో దర్శకుడు ఓం రౌత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఓం రౌత్ షేర్ చేసిన పోస్ట్‌లో.. 'జూన్ 16న ఆదిపురుష్ థియేటర్స్‌లోకి రానుంది' అని రాసుకొచ్చాడు. అలాగే దానికి ఓ 'జై శ్రీరామ్' అంటూ ఓ ప్రకటనని కూడా విడుదల చేశాడు. అందులో.. 'ఆదిపురుష్ కేవలం సినిమా కాదు. అది శ్రీరాముడిపై మనకి ఉన్న భక్తి. మన సంస్కృతి, సంప్రదాయాలపై మనకి ఉన్న గౌరవం. ప్రేక్షకులకి పూర్తి స్థాయి విజువల్ అనుభూతిని ఇవ్వడానికి.. గ్రాఫిక్స్ టీంకి దానిపై పని చేయడానికి ఎక్కువగా సమయం కావాలి. అందుకే ఆదిపురుష్ జూన్ 16, 2023న విడుదల అవుతుంది. భారతదేశాన్ని గర్వంగా ఫీల్ అయ్యేలా చేసే సినిమా తీయడానికి నిబద్ధులమై ఉన్నాం. మీ సపోర్టు, ప్రేమ, ఆశీర్వాదాలు మాకు కావాలి. ఓం రౌత్' అని రాసుకొచ్చాడు. ఈ పోస్ట్ చూసిన చాలా మంది ప్రభాస్ ఫ్యాన్స్ 'మరి జూన్‌లోనా' అంటూ తమ బాధని వ్యక్తం చేస్తున్నారు. అలాగే.. ఈ సారైనా వీఎఫ్ఎక్స్ బాగా చేయమని మరికొందరు రిక్వెస్ట్ చేస్తున్నారు. కాగా.. ఈ మూవీలో సీతగా కృతి సనన్ (ఐసతిబితి ఘాజీనినీని), రావణ్‌గా సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు.



# అప్పూ చివరి చిత్రం గంధద గుడి

### కర్ణాటక వైల్డ్ లైఫ్ ఆధారంగా నిర్మాణం

కన్నడ పవర్ స్టార్‌గా అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు నటుడు పునీత్ రాజ్ కుమార్ 46 సంవత్సరాల వయస్సులో గతేడాది అక్టోబర్ 29న గుండెపోటుతో ఆయన మరణించారు. పునీత్ హఠాన్మరణం కేవలం కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీనేకాదు, యావత్తు భారతీయ సినీ ప్రపంచమే ఉలిక్కిపడేలా చేసింది. ఇక పునీత్ నటించిన ఆఖరి చిత్రం గంధద గుడి. కర్ణాటక వైల్డ్ లైఫ్ ఆధారంగా చేసుకొని ఓ డాక్యుమెంటరీ డ్రామాగా దీన్ని రూపొందించారు. పునీత్ రాజ్ కుమార్ మొదటి వర్ధంతికి ఒక రోజు ముందు 28 అక్టోబర్ 2022న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం.. ఎందరో ప్రముఖుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాను ఉద్దేశిస్తూ తాజాగా పునీత్ భార్య అశ్విని కర్ణాటక ప్రజలకు భావోద్వేగంతో కూడిన లేఖ రాశారు. 'గంధద గుడి అప్పు కలల చిత్రం. కర్ణాటక అడవుల అందాలను కన్నడ ప్రజలకు చూపించాలని ఆయన ఈ సినిమా చేశారు. కన్నడ ప్రజలందరూ ఈ సినిమా చూడాలన్నది ఆయన కోరిక. ముఖ్యంగా పిల్లలు. మన పిల్లల కోసం అడవులను కాపాడుకుందాం. వాళ్లకి కర్ణాటక అందాలు చూపిద్దాం' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిమానులకు అశ్విని ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ చిత్రాన్ని కన్నడ ప్రజలందరూ తప్పకుండా చూడాలన్న అప్పు కోరిక మేరకు.. 'గంధద గుడి' చిత్రం కర్ణాటక వ్యాప్తంగా సింగిల్ స్క్రీన్‌లో రూ.56కి, మల్టీప్లెక్స్‌లో రూ.112కే అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం నుంచి గురువారం వరకు కర్ణాటకలోని అన్ని థియేటర్లలో ఈ చిత్రం ప్రదర్శితమవుతుందని తెలిపారు. ఈ సినిమాను తన సొంత నిర్మాణ సంస్థ ఖఖీఐ ప్రొడక్షన్స్‌లో పునీత్ భార్య అశ్విని నిర్మించారు. వైల్ట్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ అమోఘ వర్ష ఈ సినిమాను



తెరకెక్కించారు. అంతే కాదు పునీత్ రాజ్ కుమార్ తో కలిసి ఈ సినిమాలో నటించాడు ఆయన. అయితే చిత్రీకరణ పైర్‌ఖైన కొన్ని నెలలకే పునీత్ మృతి చెందారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 28న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మంచి విజయం సాధించింది.




# ఒర్హాన్‌తో ప్రేమలో నటి జాన్వీ

### అతనంటే ప్రాణం అంటూ వెల్లడి

ప్రముఖ వ్యాపార వేత్త కుమారుడితో బాలీవుడ్ నటి జాన్వీకపూర్ కొంత కాలంగా ప్రేమలో ఉందంటూ ఇటీవల సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేసిన విషయం తెలిసిందే. పార్టీలు, డిన్నర్లు, విదేశీ టూర్లకు ఇద్దరూ కలిసి వెళ్లిన ఫొటోలు సైతం ఇటీవల నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. దీంతో ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. ఈ వార్తలపై తాజాగా నటి స్పందించింది. 'మిలీ' చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ.. తన మిత్రుడు ఒర్హాన్ గురించి ఆసక్తికర విషయాలు బయటపెట్టింది. అతనితో ఉంటే తాను ఎప్పుడూ సంతోషంగా ఉంటానని తెలిపింది.ఒర్హాన్ నాకు ఎన్నో ఏళ్లుగా తెలుసు. మంచి స్నేహితుడు. అతనితో ఉంటే నేను ప్రతిక్షణం సంతోషంగానే ఉంటా. అన్ని విషయాల్లో నాకు ఎప్పుడూ సపోర్ట్‌గా నిలిచాడు. నేను అతన్ని చాలా నమ్మాను. అతను నా పక్కన ఉంటే మా ఇంట్లో ఉన్నాననే భావన కలుగుతుంది. అతను నాకు ఓ గొప్ప వ్యక్తిఅంటూ చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ నటించిన తాజా చిత్రం 'మిలీ'. నవంబర్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అనుకోని పరిస్థితుల్లో మైనస్ 18 డిగ్రీల గడ్డకట్టుకుపోయే చలిలో ఇరుక్కుపోయిన మిలీ అనే యువతి ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడింది అనే ఆసక్తికర కథాంశంతో తెరకెక్కింది ఈ చిత్రం. ఇందులో జాన్వీ మిలీ నౌదియల్‌గా కనిపించింది. మలయాళ చిత్రం 'హెలెన్'కు రీమేక్‌గా ఈ చిత్రాన్ని బోనీ కపూర్ నిర్మించారు. సన్నీ కౌశల్, మనోజ్ పవా తదితరులు కీలక పాత్రలు పోషించారు. మాతృకకు దర్శకత్వం వహించిన మత్తుకుట్టి జేవియర్ ఈ సినిమాకు దర్శకుడు.

# కమల్,మణిరత్నం కాంబో రిపీట్

35 ఏళ్ల తర్వాత మరోసారి మ్యాజిక్ రిపీట్ చేయనున్న కమల్ – మణిరత్నం నాయకన్ మూవీ తర్వాత 35ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత స్టార్ హీరో కమల్ హాసన్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మణిరత్నం కాంబోలో మూవీ రాబోతుంది. రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ , మద్రాస్ టాకీస్, రెడ్



జెయింట్ మూవీస్ క్రేజీ కాంబినేషన్ లో కమల్ హాసన్ 234 చిత్రం 2024లో థియేటర్లోకి రానున్నట్లు సగర్వంగా ప్రకటించారు. అయితే ఉలగనాయగన్ కమల్ హాసన్ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి మణిరత్నం దర్శకత్వం వహించనుండడం చెప్పుకోదగిన విషయం. పాన్ ఇండియా డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఇండియన్ 2 చిత్రీకరణలో బిజీగా ఉన్న కమల్.. తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేశారు. అయితే కమల్ హాసన్ చేయబోయే ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం వహించనున్నారు. ఇద్దరు సినీ దిగ్గజాలు కమల్ హాసన్, మణిరత్నంల మ్యాజికల్ కలయికలో వచ్చిన నాయగన్ అప్పట్లో కల్ట్ క్లాసిక్ గా నిలిచింది. దాదాపు 35 సంవత్సరాల తర్వాత మరోసారి ఆ మ్యాజిక్ రిపీట్ కాబోతుండడంపై సినీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాలీవుడ్ ఆలియా బట్‌కు శుభాకాంక్షల వెల్లువ

స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ మూవీతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఆలియా భట్.. ఇటీవలే రణ్ బీర్ కపూర్ ను పెళ్లాడింది. పెళ్లయిన రెండు నెలలకే



గుడ్ న్యూస్ చెప్పిన ఈ జంట... తాజాగా పండంటి బిడ్డకు తల్లిదండ్రులయ్యారు. దీంతో బాలీవుడ్, టాలీవుడ్ స్టార్స్ తో పాటు పలువురు ప్రముఖుల నుంచి వారికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరో, సూపర్ స్టార్ మహేశ్ బాబు ఆలియా, రణ్ బీర్ లకు విషెస్ చెప్పారు. ఆలియా షేర్ చేసిన ఫొటోను చూపిస్తూ.. 'కూతుర్లు చాలా ప్రత్యేకం' అంటూ ఆడపిల్లలపై తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. మహేశ్ బాబు సినిమాల విషయాలకొస్తే.. త్రివిక్రమ్ దర్శకత్వంలో ఘాఓః 28 చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుండగా.. థమన్ సంగీతం, నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. ఇక రాజమౌళి దర్శకత్వంలోనూ త్వరలోనే మహేశ్ సినిమా ప్రారంభంకానున్నట్టు తెలుస్తోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com